


నేటి దర్శిని తెలుగు దిన పత్రికలో ప్రకటనల కోసం సంప్రదించగలరు.
సెల్ : 94920 33365

WWW.NETIDARSHINI.COM

# నేటి దర్శిని

RNI NO: TGTEL/25/A0471
తెలుగు దిన పత్రిక
సత్య శోధనే మా లక్ష్యం...

రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి దర్శిని ఆహ్వానం పలుకుతుంది. తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

రంగారెడ్డి శుక్రవారం 22-05-2026 సంపుటి: 02 సంచిక : 21 వెల: 2 రూ పేజీలు :08 సంపాదకులు: కట్ట హిమ పావని
Ranga Reddy Friday, 22-05-2026 Volume :02 Issue: 21 RS: 2 Pages:08 Editor : Katta HimaPavani
Contact Number 9059328777



## విజయ్ తొలి మంత్రివర్గ విస్తరణ

- ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు చోటు
- మంత్రిగా ప్రమాణం చేస్తూ రాహుల్ గాంధీ ప్రస్తావన
- వివాదమవుతున్న కొత్త మంత్రుల తీరు

చెన్నై:
ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని తమిళనాడు ప్రభుత్వం విస్తరించింది. తొలి మంత్రివర్గ విస్తరణలో భాగంగా టీవీకే, కాంగ్రెస్‌కు చెందిన నాయకులు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. అయితే, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మంత్రి ఒకరు ప్రమాణం చేస్తూ ఆ పార్టీ అగ్రనేతల పేర్లను ప్రస్తావించడం వివాదానికి దారితీసింది.

-మిగతా 2 లో

## జూన్ 2 తర్వాత మద్యం ధరల బాదుడు!

- తయారీ వ్యయం పెరగడమే ధరల పెంపునకు ప్రధాన కారణం
- 10 నుంచి 15 శాతం మేర పెంపునకు మొగ్గు చూపుతున్న ప్రభుత్వం
- అధికారిక ప్రకటన వెలువడే అవకాశం


2 లో

## దేశంలో కాక్రోచ్ ప్రకంపనలు!

### 5 రోజుల్లో ఇన్‌స్టాగ్రామ్‌లో 1.6 కోట్ల మంది ఫాలోవర్లు

- జాతీయ పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ ఖాతాల్ని దాటేసి ఎంతో ముందుకు
- లీగల్ డిమాండ్ పేరిట సీజేపీ ఎక్స్ ఖాతా నిలిపివేత
- 'కాక్రోచ్ ఈజ్ బ్యాక్' పేరిట వెంటనే కొత్త ఖాతా షురూ
- సీజేపీపై హక్కులను కోరుతూ 3 ట్రేడ్‌మార్క్ దరఖాస్తులు

హైదరాబాద్,
నిరుద్యోగులను బొద్దింకలతో పోల్చుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ చేసిన వ్యాఖ్యల కారణంగా పుట్టుకొచ్చిన వ్యంగ్య రాజకీయ పార్టీ 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) దేశంలో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. గత శనివారం ప్రారంభమైన ఈ పార్టీ పేజీలను సోషల్ మీడియాలో ఫాలో అయ్యే నెటిజన్ల సంఖ్య అంతకంతకూ పెరిగిపోతున్నది. ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రస్తుతం ఈ పార్టీని 1.6 కోట్ల మంది ఫాలో అవుతున్నారు

-మిగతా 2 లో







2 లో

## పాక్ నుంచే పహల్గాం దాడి కుట్ర

- ఎన్ఐఏ ఛార్జ్‌షీట్‌లో సంచలన విషయాలు
- 'ఫాల్స్ ఫ్లాగ్' ప్రచారాన్ని కూడా పాక్ నడిపినట్లు వెల్లడి
- పాక్‌లో కొనుగోలు చేసిన మొబైల్ ఫోన్లు, టెలిగ్రామ్ ఛానళ్లతో కీలక ఆధారాలు


2 లో

## పుల్వామా దాడి సూత్రధారి హతం..

- పీవోకేలో కాల్చిచంపిన గుర్తు తెలియని వ్యక్తులు
- 40 మంది సీఆర్‌పీఫ్ జవాన్ల సజీవ దహనానికి కారణమైన పుల్వామా దాడితో పాటు కశ్మీర్‌లో పలు ఉగ్రవాద కార్యకలాపాల్లో అతడి ప్రమేయం


## కాళేశ్వరంలో సరస్వతీ అంత్య పుష్కరాలు ప్రారంభం..

- పోటెత్తిన భక్తులు
- తొలి పుణ్యస్నానం ఆచరించిన కంచి పీఠాధిపతి, మంత్రులు
- 12 రోజుల పాటు కొనసాగనున్న పుష్కర వేడుకలు
- గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల పవిత్ర త్రివేణి సంగమం ఇది
- భక్తుల కోసం ప్రభుత్వం భారీ ఏర్పాట్లు



హైదరాబాద్
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో సరస్వతీ అంత్య పుష్కరాలు గురువారం ఉదయం వైభవంగా ప్రారంభమయ్యాయి. కంచి మఠం పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి తొలి పుణ్యస్నానం ఆచరించి పుష్కరాలను లాంఛనంగా ప్రారంభించారు. ఉదయం 5:43 గంటలకు ఆయనతో పాటు రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు దంపతులు పవిత్ర స్నానం

-మిగతా 2 లో




## నిప్పులకొలిమి

- ఎండదెబ్బకు అట్టుడుకుతున్న తెలంగాణ
- 20 జిల్లాల్లో 46 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు
- ఈనెల 25 వరకు వడగాలులు వీస్తాయన్న వాతావరణశాఖ
- మధ్యాహ్నం సమయంలో బయటకు రావొద్దని ప్రజలకు సూచన

హైదరాబాద్ :
రాష్ట్రం నిప్పుల కొలిమిలా మండిపోతోంది. భానుడి సెగతో అట్టుడుకుతోంది. అధిక వేడితో కూడిన వడగాలులకు ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఉక్కపోతకు ఇంట్లో ఉండలేక వేడిగాలులకు బయటకు రాలేక నానా తంటాలు పడుతున్నారు. గురువారం రాష్ట్రంలోని 20 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలకు పైనే నమోదయ్యాయి. దీంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజలు బయటకు రావొద్దని వైద్యులు సూచిస్తున్నారు. మరోప క్క ఈ వడగాలులు ఈనెల 25 వరకు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.

-మిగతా 2 లో

## కార్మికులకు ప్రభుత్వం శుభవార్త

### కనీస వేతనాలు అమలుకు నిర్ణయం

- కేబినేట్ సబ్‌కమిటీ నిర్ణయాలకు ఆమోదం
- లబ్ధిపొందనున్న 1.11 కోట్ల మంది కార్మికులు
- బండి తనయుడు భగీరథను పోలీసులే అరెస్ట్ చేశారు
- కెటిఆర్ ఇంకా ప్రభుత్వంలోనే ఉన్నాడన్న భ్రమలో ఉన్నారు
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,
కార్మికులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. కనీస వేతనాలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి కీలక విషయాలను వెల్లడించారు. కార్మికుల కనీస వేతనాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం రేవంత్ తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో 1.11 కోట్ల మంది కార్మికులు నష్టపోయా రని.. అందుకే ఉప ముఖ్యమంత్రి భట్టి

-మిగతా 2 లో






## పంటల కొనుగోలుపై ఎన్నాళ్లీ మొద్దునిద్ర?

- సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ బహిరంగలేఖ
- రైతుల ప్రాణాలు పోతున్నా పంటలు కొనరా?
- ధాన్యం తగులబెట్టుకున్నా తండ్లాట తీర్చరా?
- కేంద్రాల్లోనే కుప్పకూలుతున్నా కనికరించరా?
- రైతులే రేపు సర్కార్‌కు కీలెరిగి వాతలు పెడుతరు
- 30 నెలల్లో సమైక్య పాలననాటి పరిస్థితులు

హైదరాబాద్,
'పంటల కొనుగోలుపై ఎన్నాళ్లీ ఈ మొద్దునిద్ర? రైతుల ప్రాణాలు పోతున్నా పంటలు కొనరా? కొనుగోలు కేంద్రాల్లోని వడ్ల రాశులపైనే కుప్పకూలుతున్నా కనికరించరా? కడుపు మండి ధాన్యం తగులబెట్టుకున్న అన్నదాతల తండ్లాట తీర్చరా? పంటలనే నమ్ముకొని రైతులు సంబురపడాల్సిన కొనుగోలు కేంద్రాల్లో ఈ మరణ మృదంగమేమిటి? చేతగాని, చేవచచ్చిన సర్కార్ వైఫల్యానికి పరాకాష్ట కాదా?' అని రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ తీరుపై, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్లక్ష్య వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి గురువారం కేటీఆర్ లేఖ రాశారు. పండించిన పంట ఉత్పత్తులను అమ్ముకొనేందుకు రెండు నెలలుగా అన్నదాత పడుతున్న కష్టాలను ఆ లేఖలో ఏకరువు పెట్టారు. నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో రోడ్డెక్కని రైతులేడని, రాస్తారోకో జరుగని రహదారి లేదని పేర్కొన్నారు. నేడు ప్రభుత్వాన్ని బూతులు తిడుతున్న

-మిగతా 2 లో

## లిక్కర్‌పై.. జెన్‌జీ అనాసక్తి!

### ఆల్కహాల్‌కు దూరం దూరం



- ఆరోగ్యమే ముఖ్యమంటున్న నేటి తరం
- నాలుగేళ్లలో తగ్గిన రూ.70 వేల కోట్ల అమ్మకాలు
- ప్రీమియం బ్రాండ్స్ లిక్కర్ షేర్లు భారీగా పతనం

న్యూఢిల్లీ,
ఈతరం జెన్ జీ ఆలోచ నలు, అలవాట్లు పూర్తిగా మారుతున్నాయి. ముఖ్యంగా మద్యం తాగే విషయంలో వారు మును పటిలా ఆసక్తి చూపించడం లేదు. ఆరోగ్యంపై శ్రద్ధ పెరగడం, సరికొత్త లైఫ్‌స్టైల్ ట్రెండ్స్ పాలో అవ్వడం వల్ల ఆల్కహాల్‌కు దూరంగా ఉంటున్నారు. దీని ప్రభావం గ్లోబల్ లిక్కర్ మార్కెట్‌పై తీవ్రంగా పడింది.

-మిగతా 2 లో

## ఎబోలా పై కేంద్రం హై అలర్ట్



- భారత్‌కు వచ్చే విదేశీ ప్రయాణికులకు అడ్వైజరీ జారీ
- ఇండియా, ఆఫ్రికా సదస్సు వాయిదా

న్యూఢిల్లీ
ప్రపంచవ్యాప్తంగా ఎబోలా వైరస్ కలకలం రేపుతున్న వేళ కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఎబోలా తీవ్రత ఎక్కువగా ఉన్న ఆఫ్రికా దేశాల నుంచి భారతదేశానికి వచ్చే ప్రయాణికుల కోసం కేంద్ర ఆరోగ్య శాఖ అడ్వైజరీ జారీ చేసింది. ఈ మేరకు ఆరోగ్య శాఖ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ కీలక ఆరోగ్య

-మిగతా 2 లో

# లిక్కర్‌పై.. జెన్‌జీ అనాసక్తి!

మొదటి తరువాయి

కేవలం నాలుగేళ్ల లోనే ప్రపంచంలోని టాప్ మద్యం కంపెనీలు ఏకంగా 830 బిలియన్ డాలర్స్ మార్కెట్ విలువను కోల్పోయాయి.

**కంపెనీల మార్కెట్ వాల్యూ అతలాకుతలం**

బ్లూమ్‌బెర్గ్ రిపోర్ట్ ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న దాదాపు 50 ప్రధాన మద్యం కంపెనీల షేర్లు ఘోరంగా పడిపోయాయి. ఇక జూన్ 2021 నాటి పీక్ స్టేజ్‌తో పోలిస్తే ఇప్పుడు ఈ కంపెనీల మార్కెట్ వాల్యూ 46% మేర పతనమైంది. జనాభా మద్యం తాగడం తగ్గించడమే ఇందుకు ప్రధాన కారణమని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

**బ్రాండెడ్ కంపెనీల షేర్లలో భారీ క్షీణత**

మనం రెగ్యులర్‌గా వినే డియాజియో, పెర్నోడ్ రికార్డ్, జాక్ డానియెల్స్ లాంటి పెద్ద పెద్ద ఇంటర్నేషనల్ బ్రాండ్ల షేర్లు గత ఐదేళ్లలో ఎన్నడూ లేనంత గరిష్ట స్థాయికి పడిపోయాయి. ఇక ఫ్రెంచ్ చెందిన ఫేమస్ బ్రాండ్ 'రెమి కొయింట్రో' షేర్లు కూడా 2021తో పోలిస్తే 40% పైగా నష్టపోయాయి.

**మారిన కుర్రాళ్ల ట్రెండ్.. సెలబ్రిటీల ప్రభావం**

ఇప్పుడున్న యూత్ ఆల్కహాల్‌ను ఒక క్రేజీ విషయంగా చూడటం లేదు. హాలీవుడ్ స్టార్స్ టామ్ హాలాండ్, కేటీ పేర్రీ లాంటి సెలబ్రిటీలు తాము మద్యానికి దూరంగా ఉంటున్నామని ప్రకటించడం కూడా కుర్రాళ్లపై బాగా ప్రభావం చూపించింది. ఇక 'నో–ఆల్కహాల్' లేదా 'ఆల్కహాల్ ఫ్రీ' లైఫ్‌స్టైల్ వైపు యువత మొగ్గు చూపుతోంది.

**బరువు తగ్గే మందులు, ఇతర కారణాలు**

ఆరోగ్య సంస్థల హెచ్చరికల వల్ల కూడా జనాలు అలవాట్లు మార్చుకుంటున్నారు. దీనికి తోడు బరువు తగ్గే మందులు వాడుతున్న వారు కూడా మద్యానికి దూరంగా ఉంటున్నారు. అలాగే అమెరికా లాంటి దేశాల్లో గంజాయి ప్రత్యామ్నాయంగా మారడం, చైనాలో ప్రభుత్వ ఫంక్షన్లలో మద్యంపై నిషేధం విధించడం కూడా మార్కెట్‌ను దెబ్బతీశాయి.

# ఎబోలా పై కేంద్రం హై అలర్ట్

మొదటి తరువాయి

మార్గదర్శకాలను విడుదల చేసింది. ఎబోలా ప్రభావిత దేశాల నుంచి భారత్‌కు వచ్చే ప్రయాణికులు, ఇమ్మిగ్రేషన్ తనిఖీలకు ముందే ఆరోగ్య అధికారులను సంప్రదించాలని కోరింది. ముఖ్యంగా డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో (డీఆర్‌సీ), ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాల నుంచి వచ్చే ప్రయాణికులు ఎబోలా లక్షణాలు కనిపిస్తే వెంటనే ఎయిర్‌పోర్ట్ ఆరోగ్య అధికారులకు సమాచారం ఇవ్వాలని స్పష్టం చేసింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) ఇటీవల కాంగో, ఉగాండాలో వైరస్ వ్యాప్తిపై 'గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీ' ప్రకటించిన నేపథ్యంలో కేంద్రం ఈ చర్యలు చేపట్టింది. అయితే ఇది ప్రపంచవ్యాప్త మహమ్మారి కాదని డబ్ల్యూహెచ్‌ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అథనామ్ గెబ్రియేసస్ స్పష్టం చేశారు.

అడ్వైజరీలోని సూచనలు

కేంద్ర ఆరోగ్య శాఖ విడుదల చేసిన అడ్వైజరీ ప్రకారం, ఎబోలా ప్రభావిత దేశాల నుంచి భారత్‌కు చేరుకునే ప్రయాణికులు జ్వరం, తీవ్ర అలసట, నీరసం, తలనొప్పి, కండరాల నొప్పులు, వాంతులు, విరేచనాలు, గొంతు నొప్పి, శరీరంలో అనూహ్య రక్తస్రావం వంటి లక్షణాలు ఉంటే వెంటనే విమానాశ్రయంలోని ఆరోగ్య విభాగానికి సమాచారం ఇవ్వాలి. ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్‌కు ముందే తమ ఆరోగ్య పరిస్థితిని వెల్లడించాలని అధికారులు సూచిం చారు. అలాగే ఎబోలా అనుమానితులు లేదా నిర్ధారిత రోగుల రక్తం, శరీర ద్రవాలతో నేరుగా సంబంధం కలిగిన ప్రయాణికులు కూడా వెంటనే ఆరోగ్య అధికారులను సంప్రదించాలని డీజీహెచ్‌ఎస్ పేర్కొంది. ఇది ఇతర ప్రయాణికుల భద్రత దృష్ట్యా అత్యంత కీలకమని పేర్కొంది. అదేవిధంగా, భారత్‌కు వచ్చిన తర్వాత 21 రోజుల లోపు ఎవరైనా పైన చెప్పిన లక్షణాలతో బాధపడితే వెంటనే వైద్యులను సంప్రందించాలని, తమ ప్రయాణ చరిత్రను అధికారులకు వెల్లడించాలని సూచించింది.

# నిప్పులకొలిమి

మొదటి తరువాయి

పలుచోట్ల పదేండ్ల రికార్డులు దాటేసి

సూర్యుడి ఉగ్రరూపంతో పలుచోట్ల గత పదేండ్ల మే నెల రికార్డులు బద్దలయ్యాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 2019 మే 24, 29, 30 తేదీల్లో అత్యధిక ఉష్ణోగ్రత రికార్డు 46.3 డిగ్రీలుండగా బుధవారం దానిని అధిగమించి దిలావర్‌పూర్‌లో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అలాగే హనుమకొండలో పదేండ్ల రికార్డు 2017 మే 22, 23 తేదీల్లో 45 డిగ్రీలుంటే తాజాగా 46.4 డిగ్రీలతో ఊహించని కొత్త రికార్డు నమోదైంది. కుమురం భీం ఆసిఫాబాద్, జనగామ జిల్లాల్లో తీవ్ర వడగాలులు, ఇతర జిల్లాల్లో వడగాలులు వీచినట్టు హైదరాబాద్ వాతావరణశాఖ తెలిపింది. రాష్ట్రంలో అత్యధికంగా నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో 46.5, హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలో 46.4, కరీంనగర్ జిల్లా చొప్పదండిలో 46.4 డిగ్రీల రికార్డు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 19 జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవ్వడం కలవరపాటు పెడుతోంది. మొత్తం 33 జిల్లాల్లోనూ 40.5 డిగ్రీలకన్నా ఎక్కువగా ఉష్ణోగ్రతలు ఉన్నాయి. ఈ ఎండల ధాటికి జనం అల్లాడిపోతున్నారు. రైతులు, కూలీల పరిస్థితి మరింత దయనీ యంగా మారింది. వారికి పని స్థలాల్లో కనీస సౌకర్యాలు కల్పించకపోవటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక మూగజీవాల పరిస్థితి చెప్పనవసరం లేదు.

# దేశంలో కాక్రోచ్ ప్రకంపనలు!

మొదటి తరువాయి

దేశవ్యాప్తంగా లక్షలాది మంది కార్యకర్తలు ఉన్నట్టు చెప్పుకొనే జాతీయ పార్టీలకు కూడా ఇన్‌స్టాగ్రామ్‌లో ఇంతమంది ఫాలోవర్లు లేకపోవడం గమనార్హం. 141 ఏండ్ల కిందట ఏర్పడిన కాంగ్రెస్ పార్టీకి ఇన్‌స్టాలో 1.33 కోట్ల మంది ఫాలోవర్లు ఉండగా, 46 ఏండ్ల కిందట ఏర్పడిన బీజేపీకి 88 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. అయితే, ప్రారంభించిన ఐదు రోజుల్లోనే సీజేపీ ఇన్‌స్టా పేజీకి 1.6 కోట్ల మంది ఫాలోవర్లు రావడం గమనార్హం.

**కాక్రోచ్ ఈజ్ బ్యాక్**

సోషల్‌మీడియాలో సంచలనాలను సృష్టిస్తున్న సీజేపీ ఎక్స్ ఖాతాను భారత్‌లో నిలిపేశారు. చట్టపరమైన డిమాండ్ పేరిట ఖాతాను నిలిపివేశారంటూ సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే, సీజేపీ ఎక్స్ ఖాతా నిలిపేసిన గంటల వ్యవధిలోనే ఆ డిజిటల్ అవుట్‌ఫిట్ నుంచి కొత్త ఖాతా క్రియేట్ అయ్యింది. 'కాక్రోచ్ ఈజ్ బ్యాక్' పేరిట ప్రారంభమైన ఈ ఖాతాను నిమిషాల వ్యవధిలో వేలాది మంది ఫాలో కావడం గమనార్హం. 'నిన్న మా ఎక్స్ ఖాతాను హ్యాక్ చేసే ప్రయత్నాలు జరిగాయి. ఇప్పుడు ఖాతాను నిలిపేశారు. ఇలాంటిది ఏదో ఒకటి జరుగుతుందని మేము ముందే ఊహించాం. అందుకే, 'కాక్రోచ్ ఈజ్ బ్యాక్' అనే ఖాతాతో మా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాం. ప్రస్తుత పరిణామాలను న్యాయపరంగా పరిష్కరించుకొంటాం' అని అభిజీత్ వెల్లడించారు.తెలంగాణ సమాచారం

**ట్రేడ్ మార్క్ దరఖాస్తులు**

సీజేపీ పేరుపై హక్కులను కోరుతూ మూడు వేర్వేరు ట్రేడ్‌మార్క్ దరఖాస్తులు దాఖలయ్యాయి. అయితే, సీజేపీని స్థాపించిన అభిజీత్ కాకుండా వేర్వేరు వ్యక్తులు ఈ దరఖాస్తులను దాఖలు చేయడం గమనార్హం. అజీమ్ అడంభాయ్ జామ్, అఖండ్ స్వరూప్ అనే వ్యక్తులతో పాటు కాక్రోచ్ జనతా పార్టీ అనే యాజమాన్య సంస్థ వేర్వేరుగా సీజేపీ పేరు కోసం దరఖాస్తులు చేసినట్టు సమాచారం.

# పుల్వామా దాడి సూత్రధారి హతం..

**న్యూఢిల్లీ:**

2019 పుల్వామా దాడి సూత్రధారుల్లో ఒకరైన హమ్జా బుర్హాన్ హతమయ్యాడు. పాక్ ఆక్రమిత కశ్మీర్(పీవోకే)లో అతడిని గుర్తు తెలియని వ్యక్తులు కాల్చిచంపారు. ముజఫరాబాద్‌లో ఈ ఘట న జరిగింది. పుల్వామాకు చెందిన బుర్హాన్ 2017లో ఉన్నత చదువుల నిమిత్తం పాక్ వెళ్లి అక్కడ నిషేధిత అల్–బద్ సంస్థలో చేరి కమాండర్ స్థాయికి ఎదిగాడు.ఆ తర్వాత కశ్మీర్ తిరిగి వచ్చి యువతలో ఉగ్రవాద బీజాలు నాటాడు. ఫిబ్రవరి 14, 2019లో 40 మంది సీఆర్‌పీఫ్ జవాన్ల సజీవ దహనానికి కారణమైన పుల్వామా దాడితో పాటు కశ్మీర్‌లో పలు ఉగ్రవాద కార్యకలాపాల్లో అతడి ప్రమేయం ఉన్నది.

# కార్మికులకు ప్రభుత్వం శుభవార్త

మొదటి తరువాయి

విక్రమార్క ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీని నియమించామని అన్నారు. సబ్ కమిటీ నివేదించిన అంశాలపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తరఫున శుభాకాంక్షలు. కార్మికులను నాలుగు కేటగిరీలుగా చేశాం. అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్‌గా విభజించాం. వర్క్ జోన్లను మూడు భాగాలుగా విభజించాం. జోన్–1లో మున్సిపల్ కార్పొరేషన్స్, జోన్–2లో మున్సిపాలిటీలు, జోన్–3లో గ్రామీణ ప్రాంతాలను తీసుకుని కనీసవేతనం నిర్ణయించాం అన్నారు. అన్‌స్కిల్డ్ కేటగిరీలో కనీస వేతనాన్ని రూ.12,750 నుంచి రూ.16 వేలకు పెంచాం. సెమీ స్కిల్డ్ కేటగిరీలో రూ.13,152 నుంచి రూ.17 వేలకు.. స్కిల్డ్ కేటగిరీలో రూ.13,772 నుంచి రూ.18,500కు పెంచాం. హైలీ స్కిల్డ్ కేటగిరీలో రూ.14,607 నుంచి రూ.20 వేలకు పెంచాం. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో 1.11 కోట్ల మంది కార్మికులకు మేలు జరుగుతుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం జూన్ 1, 2026 నుంచి అమలవుతుంద

ని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మొదటిసారిగా కార్మికుల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయం ఇది. గత ప్రభుత్వం తన బాధ్యతను వదిలేసింది. మా ప్రభుత్వం బాధ్యతతో వారి ప్రయోజనం కోసం నిర్ణయం తీసుకుంది. కార్మిక నాయకుడంటే వెంకటస్వామి గుర్తొస్తారు. ఆయన వారసుడిగా మంత్రి వివేక్ వెంకటస్వామి.. కార్మికుల



సంక్షేమం కోసం మంచి నిర్ణయం తీసుకున్నారు. యువతకు నేను ఒకటే సూచన చేస్తున్నా. ఐటీ, అమెరికా అనే ఆలోచనను వీడండి. ఉద్యోగాలు రాని, ఉపాధి అవకాశాలు లేని చదువులు వ్యర్థం. సాంకేతిక నైపుణ్యంతో జర్మనీ, జపాన్, సింగపూర్ లాంటి ఇతర దేశాల్లో అనేక అవకాశాలు ఉన్నాయి. అందుకే రాష్ట్ర ప్రభుత్వం స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహిస్తోంది. ఆ దిశగా యువత దృష్టి సారించాలని సూచించారు. ప్రజా సమస్యలను, దేశాల మధ్య యుద్ధాన్ని బీజేపీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం రాజకీయ కోణంలో చూస్తోంది. అందుకే ఎన్నికలు అయిపోగానే పెట్రోల్, డీజిల్ ధరలను రోజుకోసారి పెంచుతున్నారు. మా ప్రభుత్వం ప్రతి అంశాన్నీ దీర్ఘకాలిక దృష్టితో చూస్తుంది. అందుకే కార్మికుల కనీస వేతనం పెంపుపై నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు పక్రియ 80 శాతం పూర్తయింది. ఇంకా 20 శాతం మిగిలి ఉంది. ఆ పక్రియ కూడా త్వరలోనే పూర్తి చేస్తాం. బీఆర్ఎస్ నేతలు మానవత్వం మరిచిపోయి వ్యవహరిస్తున్నారు. రైతుల విషయంలో శవ రాజకీయాలు చేయాలని చూస్తున్నారు. రాజకీయాల కోసం మరీ ఇంత దిగజారి వ్యవహరిస్తారా?. నిజంగా రైతులపై ప్రతిపక్షాలకు చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. పోక్సో కేసులో బండి భగీరథ్‌ను పోలీసులే అరెస్ట్ చేశారని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడిని అప్పగించి ఉంటే తమ ఇంట్లోనే అప్పగించి ఉండేవారు. పోక్సో కేసులో ఏదో సాధించినట్లు బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు. రాజకీయాలు చేయాలనుకుంటే ఎన్నికల్లో ఓడించాలి.. అంతేకాని దిగజారి ప్రవర్తించొద్దు. కేటీఆర్ బావమరిది ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ దొరికినా నోటీసు ఇచ్చి విచారించాం. బండి భగీరథ్ విషయంలోనూ నోటీసులు ఇచ్చి విచారణ చేస్తున్నాం. పోక్సో కేసులో పోలీసులు ప్రొసీజర్ ప్రకారమే వ్యవహరిస్తున్నారు. కేటీఆర్ ఇంకా కల్వకుంట రాజ్యాంగంలోనే ఉన్నానని అనుకుంటున్నారని అంటూ ఎద్దేవా చేశారు. కేసీఆర్ దిగిపోయి చాలా రోజులు అయ్యింది. పార్టీ మీటింగ్ కోసం జగిత్యాలకు వెళ్లిన కేసీఆర్.. రాష్ట్రంలో ఇంత పెద్ద సంఘటన జరిగితే ఎందుకు బయటకు రాలేదు?. కులగణన విషయంలో సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. తెలంగాణ నిర్ణయాన్ని ఉన్నత న్యాయస్థానం సమర్థించడం మాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాం. తెలంగాణలో జనగణనతో పాటు కులగణన చేసి అన్ని వివరాలు ప్రజల ముందుంచాం. 'జనగణనలో కులగణన' విషయంలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా నిలిచింది. మోదీ ప్రభుత్వం తక్షణమే జనగణనలో కులగణన చేర్చి బలహీన వర్గాలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించాలి' అని అన్నారు.

# పంటల కొనుగోలుపై ఎన్నాళ్లీ మొద్దునిద్ర?

మొదటి తరువాయి

రైతులే రేపు కీలెరిగి వాతలు పెడుతారని హెచ్చరించారు. వడ్ల కొనుగోలుకు కాంటా పెట్టని కాంగ్రెస్ సర్కార్‌కు రైతన్న చేతిలోనే కౌంట్‌డౌన్ మొదలైందని స్పష్టంచేశారు.తెలంగాణ సమాచారం

అరాచక పాలనకు ఆనవాళ్లు

తొమ్మిదిన్నరేండ్ల కేసీఆర్ పాలనలో కొం డంత ధైర్యంతో బతికిన అన్నదాత.. కాంగ్రెస్ రెండున్నరేండ్ల పాలనలో ఆత్మవిశ్వాసం కోల్పోయి రోడ్డున పడ్డాడని సీఎంకు రాసిన లేఖలో కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. ఆరు దశాబ్దాల కష్టాలు శాశ్వతంగా తీరిపోయానని సంబురంగా సాగు చేసుకుంటున్న రైతన్నల నోట్లో కాంగ్రెస్ మట్టికొట్టిందని దుయ్యబట్టారు. రైతుకు రక్షణగా కేసీఆర్ అమలు చేసిన పథకాలకు రేవంత్ సర్కార్ పాతరేసి అన్నదాత వెన్ను విరిచిందని మండిపడ్డారు. కాంగ్రెస్ అరాచక పాలన ఆనవాళ్లు పరాకాష్టకు చేరాయని తూర్పారబట్టారు. పెట్టుబడి సాయా న్ని నాలుగుసార్లు ఎగ్గొట్టినా, యూరియా కష్టాల పాల్జేసినా వాటిని అధిగమించి పంటలు పండిస్తే కొనుగోలు చేసే నాథుడే లేడని ధ్వజమెత్తారు. 'మీరు చేసిన ద్రోహంతోపాటు వడదెబ్బ బారిన పడి 10 మందికి పైగా రైతులు ప్రాణాలు విడిచారు. 30 నెలల్లో సమైక్య పాలనలోని పరిస్థితులను తెచ్చి రైతులను నిండాముంచారు. ఇన్నాళ్లు సంతోషంగా సాగిన సాగును కన్నీటి సేద్యంగా మార్చారు. రైతుల కన్నీళ్లతో ఖాళీగా ఉన్న రిజర్వాయర్లు నిండేలా ఉన్నాయి' అని పేర్కొన్నారు. 'చివరికి మీ సొంత నియోజకవర్గమైన కొడంగల్ రైతులు సైతం రోడ్డెక్కి దుమ్మెత్తిపోసే దుస్థితి వచ్చిందంటే సంక్షోభంలో చిక్కుకున్న సాగు పరిస్థితికి అద్దంపడుతుంది' అని స్పష్టంచేశారు.

**ముక్కునేలకు రాసి క్షమాపణలు చెప్పండి**

వరంగల్ నుంచి ఖమ్మందాకా కొనుగోలు కేంద్రాల్లో ఒక్క లారీ లోడ్ కూడా ఎత్తడం లేదని కేటీఆర్ పేర్కొన్నా రు. 'కొనుగోలు చేసిన పంటలోనూ క్వింటాకు 10 కిలోలకు పైగా తరుగు పెడితే రైతుకు మిగిలేదేంటో చెప్పాలి.. గన్నీ బ్యాగుకు రూ.50 డిపాజిట్ చేయాల్సి రావడం సిగ్గుచేటని తె లిపారు. 'బోనస్ ఇచ్చే ముఖం మీ సర్కార్‌కు ఎలాగూ లేదు.. కనీసం వడ్లను సైతం కొనుడు చేతగాకుంటే ముక్కునేలకు రాసి 60లక్షల మంది రైతులకు క్షమాపణ చెప్పా లి' అని డిమాండ్ చేశారు. రైతులు గోసప డుతుంటే పర్యాటక వారోత్సవాలు జరుపుకోవడం బాధాకరమని మండిపడ్డారు. రేవంత్ చేసిన సాగుద్రోహానికి ఇప్పటివరకూ వెయ్యి మందికిపైగా రైతులు బలైపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్రాల్లో చనిపోయిన రైతుల కుటుంబాలకు రూ.25లక్షల చొప్పున పరిహారం అందజేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# విజయ్ తొలి మంత్రివర్గ విస్తరణ

మొదటి తరువాయి

దీనిపై గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ సీరియస్ అయ్యారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజేష్ కుమార్, విశ్వనాథన్‌లకు విజయ్ క్యాబినెట్‌లో చోటు దక్కింది. కుమార్ వేదికపై ప్రమాణపత్రాన్ని చదువుతూ.. తన ప్రమాణస్వీకారాన్ని ముగించారు. ఆ తరువాత కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ, కామరాజ్ (తమిళనాడు దివంగత నేత), రాహుల్ గాంధీ ల పేర్లను ప్రస్తావించారు. దీనిపై గవర్నర్ సీరియస్‌గా స్పందించారు. 'అది మీ ప్రమాణంలో భాగం కాదు' అంటూ మందలించారు. అనంతరం రాజేష్ కుమార్ తన ప్రమాణపత్రంపై సంతకం చేసి అక్కడినుంచి వెళ్లిపోయారు. ప్రస్తుతం ఈ సంఘటన చర్చనీయాంశంగా మారింది.

పాటపై మరో వివాదం..

ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముందు రాష్ట్ర గీతాన్ని చివరిలో ఆలపించడం పైనా వివాదం చెలరేగింది. కార్యక్రమంలో వందేమాతరం, జాతీయగీతం తర్వాత తమిళ గీతాన్ని ఆలపించడంపై వామపక్ష పార్టీలు అభ్యంతరం తెలిపాయి. దీనిపై సీపీఐ కార్యదర్శి ఎం.వీరపాండియన్ విలేకరులతో మాట్లాడుతూ.. తమిళనాడు గవర్నర్ రాష్ట్ర గీతానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. జాతీయగీతాన్ని తాము గౌరవిస్తున్నామని స్పష్టం చేశారు. అయితే, ఈ వివాదంపై సీఎం విజయ్ దగ్గర తాము ప్రస్తావించామని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి పి.షణ్ముగం తెలిపారు. గవర్నర్ పాల్గొనే అన్ని కార్యక్రమాల్లోనూ మొదట వందేమాతరమే ఆలపిస్తారని సీఎం స్పష్టం చేసినట్లు వెల్లడించారు. కాగా.. సీఎంగా విజయ్ ప్రమాణస్వీకారం చేసిన రోజు కూడా ఇదే విషయంపై వివాదం తలెత్తింది. ఇక, కొత్తగా ఏర్పడిన తమిళనాడు ప్రభుత్వంలోకి టీవీకేకు చెందిన 21 మంది, కాంగ్రెస్‌కు చెందిన ఇద్దరు సహా మొత్తం 23 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు.

## జూన్ 2 తర్వాత మద్యం ధరల బాదుడు!

**-తయారీ వ్యయం పెరగడమే**
**ధరల పెంపునకు ప్రధాన కారణం**
**-10 నుంచి 15 శాతం మేర**
**పెంపునకు మొగ్గు చూపుతున్న ప్రభుత్వం**
**-అధికారిక ప్రకటన వెలువడే అవకాశం**

హైదరాబాద్ :

తెలంగాణలో మద్యం ప్రియులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం షాక్ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. రాష్ట్రంలో త్వరలోనే అన్ని రకాల మద్యం, బీర్ల ధరలు పెరగనున్నాయి. రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 తర్వాత ధరల పెంపుపై అధికారిక ఉత్తర్వులు వెలువడనున్నాయని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్ర ఖజానాకు అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గత కొంతకాలంగా మద్యం తయారీ



కంపెనీల నుంచి ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి వస్తోంది. ముడిసరుకుల ధరలు, ముఖ్యంగా సీసాల తయారీ ఖర్చు పెరగడమే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. పశ్చిమాసియా యుద్ధం, కమర్షియల్ గ్యాస్ ధరలు రెట్టింపు కావడం వంటి కారణాలతో సీసాల తయారీ వ్యయం 15 నుంచి 20 శాతం వరకు పెరిగిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ధరలను సవరించాలని కంపెనీలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. మద్యం ధరల పెంపు, ఆదాయ వనరులపై అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం గతంలోనే ఓ త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులు, పొరుగు రాష్ట్రాల్లోని ధరలను విశ్లేషించిన ఈ కమిటీ రాష్ట్రంలో 25 నుంచి 30 శాతం వరకు ధరలు పెంచవచ్చని ప్రభుత్వానికి సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. అయితే, ఒకేసారి ఇంత భారీగా పెంచితే ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందన్న ఆలోచనతో ప్రభుత్వం సుమారు 10 నుంచి 15 శాతం మేరకే పెంపునకు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఈ పెంపు నిర్ణయం అమలైతే సాధారణ, మీడియం బ్రాండ్లతో పాటు ప్రీమియం బ్రాండ్ల ధరలు కూడా పెరగనున్నాయి. పెరిగిన ధరల ద్వారా ప్రభుత్వానికి అదనపు ఆదాయం లభించనుండగా, మద్యం ప్రియులపై మాత్రం భారం పడనుంది. ఆర్థిక, అబ్కారీ శాఖలు దీనికి సంబంధించిన కసరత్తును ఇప్పటికే పూర్తి చేసినట్లు తెలుస్తోంది.

# కాళేశ్వరంలో సరస్వతీ అంత్య పుష్కరాలు ప్రారంభం..

చేశారు. తెలంగాణలో తొలిసారిగా జరుగుతున్న ఈ పుష్కరాలకు భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. గోదావరి, ప్రాణహిత నదులతో పాటు అంతర్వాహినిగా ప్రవహించే సరస్వతి నది కలిసే పవిత్ర త్రివేణి సంగమ క్షేత్రమే కాళేశ్వరం. దేశంలో ప్రయాగ్‌రాజ్ తర్వాత ఇలాంటి త్రివేణి సంగమం ఉన్న రెండో ప్రదేశం ఇదే. ఇక్కడ స్నానం ఆచరిస్తే పాపాలు తొలగిపోయి, పునర్జన్మ నుంచి విముక్తి లభిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ 12 రోజుల పుష్కరాలకు తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి సుమారు 20 నుంచి 30 లక్షల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. పుష్కరాలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించిన నేపథ్యంలో ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రత, పారిశుధ్యం, తాగునీరు, వైద్య సేవలు, రవాణా సౌకర్యాలు కల్పించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఎండల తీవ్రత దృష్ట్యా భక్తులు ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమాల్లో పలువురు ఎమ్మెల్యేలు, దేవాదాయ శాఖ అధికారులు కూడా పాల్గొన్నారు

# పాక్ నుంచే పహల్గాం దాడి కుట్ర

న్యూఢిల్లీ:

జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో 2025 ఏప్రిల్‌లో జరిగిన ఘోర ఉగ్రదాడిపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌లో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పాకిస్తాన్ కేంద్రంగా నడిచిన భారీ కుట్ర వెలుగులోకి వచ్చింది. లష్కరే తొయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' (టిఆర్ఎఫ్) హ్యాండ్లర్లు పాకిస్తాన్ నుంచి ఈ దాడిని నడిపినట్లు ఎన్ఐఏ పేర్కొంది. అలాగే 'ఫాల్స్ ఫ్లాగ్' ప్రచారాన్ని కూడా పాక్ నుంచే నడిపినట్లు ఎన్ఐఏ వెల్లడించింది.

పాక్ ఐపీ అడ్రస్ల గుర్తింపు– 'ఫాల్స్ ఫ్లాగ్' ప్రచారం బట్టబయలు

ది రెసిస్టెన్స్ ఫ్రంట్ హ్యాండ్లర్లు పాక్ నుంచి ఈ ఉగ్రదాడికి వ్యూహ రచన చేసినట్లు ఎన్ఐఏ తెలిపింది. దాడి జరిగిన వెంటనే 'కశ్మీర్ ఫైట్' అనే టెలిగ్రామ్ ఛానల్ ద్వారా 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' బాధ్యత స్వీకరించినట్లు ఎన్ఐఏ పేర్కొంది. అయితే అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర విమర్శలు రావడం, ఐరాస భద్రతామండలి దాడిని ఖండించడంతో టీఆర్ఎఫ్ వెనక్కి తగ్గి తమ ఛానల్ హ్యాక్ అయిందని చెప్పినట్లు వెల్లడించింది. ఎన్ఐఏ సాంకేతిక దర్యాప్తులో 'కశ్మీర్ ఫైట్' ఛానల్ పాకిస్తాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా రాష్ట్రంలోని బట్టగ్రామ్ ప్రాంతం నుంచి నడిచినట్లు తెలిసింది. 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్ – అఫీషియల్' అనే మరో ఛానల్ రావల్పిండి నుంచి నిర్వహించినట్లు గుర్తించింది. దాడిని భారత్ చేసిందన్న తప్పుడు ప్రచారాన్ని ప్రపంచాన్ని తప్పుదారి పట్టించేందుకు పాక్ ప్రణాళికాబద్ధంగా నడిపించిందని ఎన్ఐఏ పేర్కొంది.

# గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న గ్రామ సర్పంచ్ ఎడ్ల శంకర్





- ఉప సర్పంచ్ మావిళ్ళ మమత మన్యం

**మిడ్జిల్, మే 21 (నేటి దర్శిని ప్రతినిధి):** మిడ్జిల్ గ్రామపంచాయతీ పరిధిలోని 1వ వార్డులో గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గ్రామ సర్పంచ్ ఎడ్ల శంకర్, మావిళ్ళ మమత మన్యం అభివృద్ధి పనులను ప్రారంభించి మాట నిలబెట్టుకున్నారు. వార్డులో విద్యుత్ స్తంభాల ఏర్పాటు మరియు తాగునీటి పైప్‌లైన్ నిర్మాణ పనులను గురువారం రోజు సర్పంచ్ ఎడ్ల శంకర్, ఉపసర్పంచ్ మావిళ్ళ మమత మన్యం,వార్డు సభ్యులు రమేష్ కలిసి పర్యవేక్షిస్తూ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎడ్ల శంకర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తామని అన్నారు. కాలనీలో ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న విద్యుత్ మరియు తాగునీటి సమస్యలు పరిష్కార దిశగా అడుగులు పడటంపై స్థానిక కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ తీగలు తగిలి గడ్డి ట్రాక్టర్ భస్మం



**మిడ్జిల్, మే 21, (నేటి దర్శిని ప్రతినిధి):** మిడ్జిల్ మండలంలోని వెలుగొమ్ముల గ్రామ శివారులో ప్రమాదం అప్రమత్తమైన రైతులు మంటలు ఆర్పినా ఫలితం శూన్యం బాధిత రైతును ఆదుకోవాలంటూ గ్రామస్థుల విజ్ఞప్తి మిడ్జిల్ మండలం వెలుగొమ్ముల గ్రామ శివారులో విద్యుత్ తీగలు తగిలి గడ్డి కట్టలతో వెళ్తున్న ట్రాక్టర్ పూర్తిగా దగ్ధమైన ఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలం గుంతకోడూరు గ్రామానికి చెందిన చెన్న మల్లేష్, వెలుగొమ్ముల గ్రామానికి చెందిన భీర్ల నాగయ్య వ్యవసాయ పొలంలో ఉన్న గడ్డి కట్టలను ట్రాక్టర్ ట్రాలీలో లోడ్ చేసి గ్రామం వైపు తీసుకువెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. వ్యవసాయ పొలం నుంచి గ్రామానికి వచ్చే రహదారిపై దిగువుగా ఉన్న విద్యుత్ తీగలు గడ్డి కట్టలకు తగలడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు ట్రాలీ మొత్తం వ్యాపించి ట్రాక్టర్ ఇంజన్‌ను కూడా ఆవరించాయి. ప్రమాదాన్ని గమనించిన సమీప రైతులు వెంటనే పైపులు ఏర్పాటు చేసి నీటితో మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ మంటలు అదుపులోకి రాలేదు. గడ్డి అధికంగా ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించి ట్రాక్టర్ పూర్తిగా కాలిపోయింది. ఈ ఘటనలో బాధిత రైతుకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామ శివారులో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా వేలాడుతున్నాయని, అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ట్రాక్టర్ కోల్పోయిన రైతు కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.

# నాగోల్‌లో "కుకుబి చిల్డ్రన్స్ ప్లే జోన్ అండ్ పార్టీ అరేనా"ఘనంగా ప్రారంభం

- పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల సురేందర్ యాదవ్



**నాగోల్, మే21 (నేటి దర్శిని):** నాగోల్ డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన "కుకుబి చిల్డ్రన్స్ ప్లే జోన్ అండ్ పార్టీ అరేనా"ను తెలంగాణ రాష్ట్ర ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల సురేందర్ యాదవ్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చింతల సురేందర్ యాదవ్ మాట్లాడుతూ, చిన్నారుల వినోదం, కుటుంబాల ఆనందాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన ఈ ప్లే జోన్ మరియు పార్టీ అరేనా నాగోల్ ప్రాంత ప్రజలకు ఒక మంచి వినోద కేంద్రంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పిల్లల కోసం సురక్షితమైన ఆట స్థలాలు, కుటుంబ సభ్యులు కలిసి ఆనందంగా గడిపే వాతావరణం సమాజానికి ఎంతో అవసరమని ఆయన అన్నారు. నేటి వేగవంతమైన జీవనశైలిలో చిన్నారులకు శారీరక, మానసిక ఉల్లాసం కలిగించే ప్రదేశాలు అవసరమని, అలాంటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని యువ పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం అభినందనీయమని ఆయన తెలిపారు. వ్యాపార రంగంలో యువత ముందడుగు వేయడం స్థానిక అభివృద్ధికి దోహదపడుతుందని, ఇటువంటి సంస్థలు ఉపాధి అవకాశాలను కూడా పెంపొందిస్తాయని చెప్పారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు ప్లే జోన్‌లో ఏర్పాటు చేసిన సదుపాయాలను పరిశీలించి నిర్వాహకులను అభినందించారు. చిన్నారుల కోసం ఆధునిక ఆట పరికరాలు, కుటుంబ వేడుకల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పార్టీ ఏరియా ఆకట్టుకునేలా ఉందని పలువురు అభిప్రాయపడ్డారు.

## తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు....



**ఆమనగల్లు,మే21(నేటి దర్శిని);** ఆమనగల్లు పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి హాజరై కార్యకర్తలతో కలిసి కేక్ ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. హైదరాబాద్.. శ్రీశైలం జాతీయ రహదారి పై హైదరాబాదు చౌరస్తాలో గోలి శ్రీనివాస్ రెడ్డి పార్టీ కార్యకర్తలతో కలిసి తన జన్మదిన సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు,కౌన్సిలర్లు పాపిశెట్టి రాము,నాగిళ్ల జగన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఖలీల్, సైదులు గౌడ్,చుక్క నిరంజన్ గౌడ్,శ్రీను నాయక్,మంచుకొండ జగదీష్,రామ్నుంతల సర్పంచ్ శ్రీను నాయక్, మంగళపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, గుత్తి బాలస్వామి, గుద్దేటి మహేష్ నేత, గుజ్జరి గోపి,వడ్డే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# మహిళా సాధికారత కోసం రాజీవ్ గాంధీ చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్మరణీయం: వరంగల్ ఎంపీ డాక్టర్ .కడియం కావ్య






- రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించిన ఎంపీ
- 58 లక్షల వ్యయం తో చేపట్టనున్న పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ ,ఎమ్మెల్యే

**ఉమ్మడి వరంగల్, మే21(నేటి దర్శిని బ్యూరో):** దేశంలో సమాచార సాంకేతిక రంగం, టెలికాం విప్లవానికి రాజీవ్ గాంధీ బలమైన పునాది వేశారని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. భారతరత్న, దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పూలమాల వేసి ఘనంగానివాళులర్పించారు. అనంతరం ఎంజీఎం సర్కిల్‌లో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే గీసుగొండ మండలంలోని కోనాయిమాకుల వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసినివాళులుఅర్పించారు. గీసుగొండ మండలం, కె.యం.టి.పీ రెసిడెన్షియల్ లేఅవుట్ గ్రామంలో 58 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మీడియాతో మాట్లాడుతూ భారతదేశాన్ని ఆధునిక దిశగా తీసుకెళ్లిన దూరదృష్టి గల నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశంలో సమాచార సాంకేతిక రంగం, టెలికాం విప్లవానికి ఆయన బలమైన పునాది వేశారని పేర్కొన్నారు. యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించిన నాయకుడిగా రాజీవ్ గాంధీ చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం, మహిళా సాధికారత కోసం రాజీవ్ గాంధీ చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తోందని తెలిపారు. దేశ ఐక్యత, లౌకికవాద పరిరక్షణ కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. యువత రాజీవ్ గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేసే పార్టీ కాంగ్రెస్ అయితే, మత రాజకీయాల కోసం పనిచేసేది బీజేపీ పార్టీ అని విమర్శించారు. ప్రజల కష్టాలు తీరుస్తారని నమ్మి కేంద్రంలో బీజేపీకి అధికారం అప్పగిస్తే, యుద్ధ పరిస్థితులను బూచిగా చూపిస్తూ నిత్యావసర వస్తువుల ధరలను పెంచి సామాన్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ ఎప్పుడూ ప్రజల మధ్య ఉండే నాయకుడని అన్నారు. దేశ ప్రజలకు ప్రత్యామ్నాయ ఆశగా రాహుల్ గాంధీ ఎదుగుతున్నారని, రానున్న రోజుల్లో ఆయన దేశ ప్రధానమంత్రి కావడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి ,రేవూరి ప్రకాష్ రెడ్డి, దొంతి మాధవరెడ్డి ,డిసిసి అధ్యక్షులు ఈనగాల వెంకట్రావు రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం అమ్మేందుకు వచ్చే రైతులకు నిత్యం మజ్జిగ నీళ్ల పంపిణీ....

- రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దు..
- ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్....



**ఆమనగల్లు,మే21(నేటి దర్శిని);** రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఆమనగల్లు మార్కెట్ యార్డ్ ఆవరణలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు నేరుగా తీసుకొచ్చి ధాన్యాన్ని అమ్ముకోవచ్చని డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా రైతులను కోరారు. గురువారం మార్కెట్ యార్డు ఆవరణలో వరి ధాన్యం అమ్మేందుకు వచ్చిన రైతన్నల కోసం గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంచినీళ్ల బాటిళ్లు, మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు గంప వెంకటేష్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులెవ్వరు అధైర్య పడొద్దు చివరి గింజ వరకు వరి ధాన్యాన్ని కొనుగోలుకు ప్రాథమిక సహకార సిబ్బంది సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు. రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని, దీనితోపాటు సన్నారకం వడ్లకు రూ:500 బోనస్ ప్రభుత్వం చెల్లిస్తుందని ఆయన వివరించారు. మార్కెట్ యార్డ్ ఆవరణలో రైతుల కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగిందని మరోసారి ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో వైస్ చైర్మన్ దోనాదుల సత్యం, ఆమనగల్లు మున్సిపాలిటీ కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, దుద్దు ఆంజనేయులు, ఎనుముల రమేష్, పింగళి భాగ్యలక్ష్మిరఘు, నాగిళ్ల జగన్ అనూష శ్రీశైలం, రామ్నుంతల సర్పంచ్ శ్రీనునాయక్, మాజీ ఎంపీటీసీ లచ్చి రామ్ నాయక్, టిఆర్ఎస్ నాయకులు సయ్యద్ ఖలీల్,సైదులు గౌడ్ ,పాండు,వేణు,మీనాక్షి భూదేవి,సింగల్ విండో సీఈవోలు పద్మాకర్ రెడ్డి, దేవేందర్,సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## అదే పీఠముడి, అవే బెదిరింపులు!



అమెరికా అప్రజాస్వామిక, గొంతెమ్మ కోరికల కారణంగా పశ్చిమాసియాలో అది సృష్టించిన సంక్షోభానికి తెరపడే సూచనలు కనిపించటం లేదు. ఒక రోజు ఆలసయమైనా మనవంటి దేశాలకు ప్రాణం మీదకు వస్తున్నదంటే అతిశయోక్తి కాదు. ఇప్పటికే మన జీడీపీ వృద్ధి రేటు అంచనాలను తగ్గిస్తున్నారు.ఇలా అనేక దేశాలు రకరకాల సమస్యలను ఎదుర్కొంటున్నాయి. ఏప్రిల్ ఎనిమిదవ తేదీ నుంచి కాల్పుల విరమణ అవగాహన అమల్లోకి రావటంతో అనేక దేశాలు సంక్షోభానికి తెరపడినట్లే భావించాయి. కానీ తాజా పరిణామాలను చూస్తే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంది. సంప్రదింపులు చివరి దశలో ఉన్నాయన్న ట్రంప్, అదే నోటితో రెండు మూడు రోజుల్లో గనుక ఒప్పందం మీద సంతకాలు చేయకపోతే దాడులు తప్పవని, దౌత్య మార్గం వెంటనే మూసుకుపోతుందని హూంకరించాడు. వెంటనే గల్ఫ్ దేశాలు కోరాయి గనుక చివరి నిమిషంలో వెనక్కు తగ్గినట్లు కోతలు కోశాడు. శుద్ధి చేసిన యురేనియంపై అదుపు కలిగి ఉండటం తమ సర్వసత్తాక హక్కని ఇరాన్ సుప్రీమ్ నేత మజ్తాబా ఖమేనీ స్పష్టం చేశాడు. ఇరాన్ డిమాండ్‌కు రష్యా సంపూర్ణ మద్దతును బహిరంగంగా ప్రకటిం చటం తాజా పరిణామాల్లో సరికొత్త అంశం. దౌత్య పద్ధతుల ద్వారా సంక్షోభాన్ని పరిష్కరించాలని కూడా గట్టిగా చెప్పింది. దౌత్య కిటికీ మూసుకుపో తుందని ట్రంప్ చెబితే అదేం కుదరదని పుతిన్ చెప్పటంగా ఈ వ్యాఖ్యలను చూడవచ్చు. శుద్ధి చేసిన యురేని యంను అణుబాంబుల తయారీకే వినియో గిస్తుందని అమెరికా ప్రచారం చేయటం హిమాలయమంత అబద్ధం. ప్రపంచంలో అణువిద్యుత్ కేంద్రాలున్న దేశాలన్నీ యురేనియంను శుద్ధిచేసే వినియోగిస్తాయి. కత్తిని కుత్తుకలను ఉత్తరించటానికి వినియో గించవచ్చు, కూరగాయలను కోసేందుకు ఉపయోగించవచ్చు. తాము ఇప్పటికీ గతంలో సంతకం చేసిన అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందానికి కట్టుబడి ఉన్నట్లు ఇరాన్ పదే పదే చెబుతున్నది. ఈ అంశంలో తమతో కుదుర్చుకున్న ఒప్పందం నుంచి ఏకపక్షంగా వైదొలిగిందీ, అమలు చేయనిదీ అమెరికా అని గొంతెత్తి చెబుతున్నా అమెరికా అదుపు ఆజ్ఞల్లో ఉండే అంతర్జాతీయ మీడియా సంస్థలు విననట్లు, కననట్లు నటిస్తున్నాయి.తమ వద్ద ఉన్న యురేనియంను మరోదేశం, సంస్థకు అప్పగిస్తే తమకు భద్రత ఉండదని ఇరాన్ అంటున్నది. చరిత్రను చూసినపుడు తొలిసారిగా అణుబాంబు లను తయారు చేసిన అమెరికా రెండవ ప్రపంచ యుద్ధ ముగింపు సమయంలో జపాన్ లొంగిపోయిన తరువాత అవసరం లేకపోయినా హీరోషిమా, నాగసాకీ నగరాల మీద వేసింది.అది జపాన్‌ను లొంగదీసుకోవ టం కాదు, తమ వద్ద ఎంతటి ప్రమాదకర ఆయుధం ఉందో చూడండి, మాకు లొంగని దేశాల మీద వేసేందుకు వెనుకాడబోమని బెదరించటమే అది. అందుకే ఆ తరువాత సోవియట్ యూనియన్, ఫ్రాన్సు, బ్రిటన్, చైనా కూడా వాటిని తయారు చేశాయి. తరువాత మనదేశం, పాకిస్తాన్ కూడా అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందం మీద సంతకం చేసేందుకు నిరాకరించి అణుపరీక్షలు జరిపి వాటి సరసన చేరిన సంగతి తెలిసిందే. ఆ ఒప్పందం మీద సంతకాలు చేసిన దేశాలు కూడా తమ వద్ద ఉన్న బాంబులను మరింతగా నవీకరిస్తున్నవి, గతం కంటే శక్తివంతమైన వాటిని ఏదో ఒక పేరుతో తయారు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇరాన్ కూడా తమకూ అలాంటి హక్కుకు అనుమతించాలి లేదా దేశ భద్రతకు గట్టి హామీ అయినా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నది. 'సావిత్రీ నీపతి ప్రాణంబు దక్క అన్న యుముడి మాదిరి' ఆ అంశం గురించి ట్రంప్ మాట్లాడటం లేదు. అమెరికా నుంచి వచ్చిన తాజా ప్రతిపాదనలను తాము అందుకున్నా మని, వాటిని పరిశీలిస్తున్నట్లు చెబుతూనే తమ రేవుల దిగ్బంధనాన్ని విరమించాలని, విదేశాల్లో స్తంభింపచేసిన ఆస్తులను విడుదల చేయాలని ఇరాన్ మరోసారి స్పష్టం చేసింది. ఒప్పందమంటూనే దాడుల బెదిరింపులను చూస్తుంటే మరోసారి దాడులు జరిపేందుకు వాషింగ్టన్ సిద్ధమౌతున్నట్లు, మిలిటరీ లక్ష్యాలను వదులు కోలేదని ఇరాన్ అనుమానిస్తున్నది. అదే జరిగితే వివాదం మధ్య ప్రాచ్యం ఆవలకు విస్తరిస్తుందని కూడా హెచ్చరించింది. అమెరికా, ఇజ్రాయిల్ మీడియా సరికొత్త కథలను వండి వారుస్తున్నది. ఇరాన్ తన మిలిటరీ కేంద్రాలను తిరిగి పునరుద్ధరిస్తున్నదని, డ్రోన్ల తయారీ మొదలు పెట్టిందన్నది వాటి సారాంశం. దీనికి అమెరికా గూఢచార నివేదికలు ఆధార మంటూ చెప్పుకుంటున్నాయి. తమ ఆరువారాల దాడులలో వాటన్నింటినీ పనికి రాకుండా ధ్వంసం చేసినట్లు ట్రంప్ పదే పదే ప్రకటించిన సంగతి తెలిసిందే. ఏదో ఒకటే నిజం కావాలి, ఇరాన్‌ను చావుదెబ్బ తీసినట్లు ఆ పెద్దమనిషి బడాయి కబుర్లు అయినా చెప్పి ఉండాలి, లేకపోతే ఉత్తుత్తి కేంద్రాల మీద దాడులు చేసి అవి నిజమని వెర్రి వెంగళప్పలుగా అయినా మారి ఉండాలి. యుద్ధం, ప్రేమ, పెళ్లి వ్యవహారాల్లో అబద్దాలు ఆడటం ధర్మబద్దమే అని పెద్దలు చెప్పిన సంగతి తెలిసిందే. ఇరాక్, లిబియా, ఇరాన్, వియత్నాం, వెనెజులా తదితర దేశాల మీద అమెరికన్లు దాడులు, దురాక్రమణలకు దిగినపుడు చెప్పిన కట్టుకథల గురించి వేరే చెప్పనవసరం లేదు. ఒకవైపు చర్చలు మరోవైపు బెదిరింపులు ఇంకో వైపు ఇలాంటి కథలను చెబితే నమ్మేవారెవరూ లేరు.

# అమెరికాలో హెచ్1బి గండం

**-60 రోజుల్లో ఉద్యోగం తెచ్చుకోండి..**
**-లేదంటే దేశం విడిచి వెళ్లండి..**



న్యూఢిల్లీ మే 21(నేటి దర్శిని): మెటా, అమెజాన్ సహా అనేక టెక్ కంపెనీలు లేఆఫ్స్ ప్రకటిస్తున్న సంగతి తెలిసిందే. అమెరికాలోని కంపెనీల్లోనూ ఉద్యోగుల్ని తొలగిస్తున్నారు. ఇలా ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో భారతీయులు కూడా ఉన్నారు. అమెరికాలో ఉద్యోగం చేస్తున్న వేలమంది భారతీయులు ప్రస్తుతం ఉద్యోగాలు కోల్పోతున్నారు. ఇప్పుడు వారి సమస్య ఉద్యోగమే కాదు.. అమెరికా ఆవాసం కూడా. ఎందుకంటే ఉద్యోగాలు కోల్పోయిన వారు దేశంలో చట్టబద్ధంగా ఉండేందుకు ఉన్న హక్కును కోల్పోతారు.ఉద్యోగం లేకుంటే హెచ్1బీ వీసా రద్దవుతుంది. ఇదే జరిగితే వేలాది మంది భారతీయుల డాలర్ డ్రీమ్స్ చెదిరిపోతాయి. అమెరికాలో ఎదగాలని ఆశలు పెట్టుకున్న ఎంతోమంది భారతీయులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కోక తప్పదు. ఇటీవల అమెజాన్, మెటా, ఒరాకిల్ వంటి అనేక సంస్థలు వరుసగా ఉద్యోగుల్ని తొలగిస్తున్నాయి. ఇలా జాబ్ కోల్పోయిన వారి హెచ్1బీ వీసా స్టేటస్ రద్దవుతుంది. అయితే, వీరికి అక్కడి నిబంధనల ప్రకారం.. హెచ్1బీ వీసా హక్కు తిరిగి పొందాలంటే ఉద్యోగం కోల్పోయిన వారు 60 రోజుల్లోగా తిరిగి ఉద్యోగం పొందాలి. ఇది గ్రేస్ పీరియడ్. ఈ కాలంలోపు ఉద్యోగం పొంది స్పాన్సర్‌షిప్ పొందితేనే అమెరికాలో ఉండటానికి అవకాశం ఉంటుంది. ఒకవేళ 60 రోజుల్లో ఉద్యోగం పొందకపోతే అలాంటివారిని గుర్తించి, బలవంతంగానైనా అమెరికా నుంచి పంపించి వేస్తారు. ప్రస్తుతం లేఆఫ్స్ వల్ల భారతీయులు లక్షలాదిగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలా మంది ఏళ్లుగా అక్కడ పని చేస్తున్నారు. కొందరు ఇంటి కోసం లోన్లు తీసుకున్నారు. పిల్లల్ని అక్కడే చదివిస్తున్నారు. పర్మినెంట్ నివాసం కోసం ఎదురుచూస్తున్నారు. ఇలాంటి సమయంలో అక్కడ ఉద్యోగాలు కోల్పోతుండటం తీవ్రంగా కలవరపెడుతోంది. అయితే, ఇలా ఉద్యోగాలు కోల్పోతున్న వారు మరికొంతకాలం అమెరికాలో ఉండి ఉద్యోగం వెతుక్కునేందుకు వీలుగా ప్రస్తుతం తాత్కాలికంగా బీ--2 విజిటర్ వీసాల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. ఇటీవలి కాలంలో ఈ వీసాల కోసం దరఖాస్తులు భారీగా పెరిగిపోయాయి. ఈ వీసాలు పొందితే అమెరికాలో మరో ఆరు నెలలపాటు ఉండే అవకాశం దొరుకుతుంది. కానీ, దీనివల్ల కూడా అక్కడ అనేక న్యాయపరమైన చిక్కులు ఏర్పడే అవకాశాలున్నాయి. ఈ వీసాలు పొందడం కూడా కష్టంగా మారుతోంది. ఇందుకోసం అనేక డాక్యుమెంట్లు సమర్పించాల్సి ఉంటుంది. అమెరికాలోని కంపెనీల్లో ఈ ఏడాదిలోనే 1,10,000 మంది ఉద్యోగాలు కోల్పోయినట్లు నివేదికలు చెబుతున్నాయి.

# ట్రంప్, నెతన్యాహు మధ్య విబేధాలు

**-ఇరాన్‌పై దాడి చేయాలా.. శాంతి చర్చలా..?**



న్యూఢిల్లీ మే 21(నేటి దర్శిని)
ఇరాన్‌పై దాడి విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మధ్య విబేధాలు వచ్చినట్లు కనిపిస్తోంది. తాజాగా ఇద్దరిమధ్యా జరిగిన ఫోన్ సంభాషణలో పరస్పరం విబేధించుకున్నట్లు తెలుస్తోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం కాల్పుల విరమణ కొనసాగుతోంది. శాంతి చర్చలు ఎటూ తేలడం లేదు. ఈ నేపథ్యంలో మళ్లీ దాడి చేసే అంశాన్ని అమెరికా పరిశీలిస్తోంది.అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఇరాన్‌పై రాబోయే రోజుల్లో ఎలా వ్యవహరించాలి అనే అంశంపై ట్రంప్, నెతన్యాహు చర్చించారు. వారు ఇద్దరూ దాదాపు గంటసేపు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. అయితే, ఇరాన్‌తో వ్యవహరించాల్సిన అంశంలో ఇద్దరూ పరస్పర అభిప్రాయాల్ని వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఇరాన్‌పై త్వరగా యుద్ధాన్ని ప్రారంభించాలని నెతన్యాహు డిమాండ్ చేశారు. కానీ, కొంతకాలం వేచి చూద్దామని ట్రంప్ అన్నారు. ప్రస్తుతం ఇరాన్‌తో చర్చలు సాగుతున్నందున కొంతకాలంపాటు దౌత్యపరమైన చర్చలకు అవకాశం ఇద్దామని ట్రంప్ అన్నారు. ఈ నిర్ణయాన్ని నెతన్యాహు వ్యతిరేకించారు. ఇరాన్‌పై సైనిక ఒత్తిడి తేవాలని నెతన్యాహు కోరారు. ఇరాన్‌పై మళ్లీ దాడులు చేసి, ఆ దేశ సైన్యాన్ని ఇంకా బలహీన పర్చాలని, ఇరాన్‌లోని కీలక నిర్మాణాలపై దాడులు చేసి ధ్వంసం చేయాలని ట్రంప్‌నకు నెతన్యాహు సూచించారు. దీనివల్ల ఇరాన్‌ను ఇంకా ఒత్తిడిలోకి నెట్టవచ్చని అభిప్రాయపడ్డారు. కానీ, ఈ ప్రతిపాదనను ట్రంప్ సున్నితంగా తిరస్కరించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం చర్చలు కీలక దశకు చేరుకున్నాయని, ఇలాంటి దశలో దాడులు చేయలేమని, త్వరలోనే చర్చల ద్వారా ఒక పరిష్కారం లభిస్తుందని ట్రంప్ భావిస్తున్నట్లు తెలిపారు. అయినప్పటికీ ఇరాన్‌పై సైనిక చర్యకు అమెరికా సిద్ధంగానే ఉందన్నారు.కానీ, చర్చలకు మొదటి ప్రాధాన్యం ఇస్తున్నట్లు ట్రంప్ నెతన్యాహుతో చెప్పారు. ప్రస్తుతం ఖతార్, పాకిస్తాన్‌లు ఇరాన్‌తో మధ్యవర్తిత్వం వహిస్తూ సమస్య పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. తమ ప్రతిపాదనలకు ఇరాన్ త్వరలోనే అంగీకరిస్తుందని భావిస్తున్నట్లు ట్రంప్ చెప్పారు. అయితే, ట్రంప్ నిర్ణయంపై నెతన్యాహు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో త్వరలోనే నెతన్యాహు అమెరికాలో పర్యటించబోతున్నట్లు తెలుస్తోంది.


# నరమేధ చర్యలకు పాల్పడే పాకిస్తాన్..
# భారత్ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది!



న్యూఢిల్లీ మే 21(నేటి దర్శిని)
అంతర్జాతీయ వేదికపై పాకిస్థాన్ కు మళ్లీ భంగపాటు తప్పలేదు. ఐక్యరాజ్యసమితి భద్రతామండలి లో భారత్ పై నిందలు మోపేందుకు పాకిస్థాన్ ప్రయత్నించింది. అయితే భారత్ ఆ ప్రయత్నాలను గట్టిగా తిప్పికొట్టింది. భారత అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవడంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. సాయుధ ఘర్షణల్లో పౌరులకు రక్షణ కల్పించే అంశంపై ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో గురువారం బహిరంగ చర్చ జరిగింది. ఈ సందర్భంగా పాక్ ప్రతినిధి జమ్మూకశ్మీర్ (ఙఖఎఐ ఖఅఎ ఖుంప్తఎఙతీ) అంశాన్ని ప్రస్తావించారు.పాకిస్థాన్ వ్యాఖ్యలపై ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీష్ గట్టిగా తిప్పికొట్టారు. నరమేధ చర్యలకు పాల్పడే దేశం.. భారత అంతర్గత విషయాల గురించి ప్రస్తావించడం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఈ ఏడాది ఆరంభంలో అఫ్ఘానిస్థాన్‌పై పాకిస్థాన్ జరిపిన దాడుల గురించి హరీష్ ప్రస్తావించారు. పవిత్ర రంజాన్ మాసంలో కాబుల్‌లోని ఓ ఆస్పత్రిపై జరిగిన దాడిని ప్రపంచం ఇంకా మరిచిపోలేదన్నారు. ఈ అమానుషమైన హింసాకాండలో 269 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 122 మంది గాయపడినట్లు తెలిపారు.చీకట్లో అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకుంటూ.. అంతర్జాతీయ చట్టాల గురించి మాట్లాడటం పాకిస్థాన్ కపటత్వానికి నిదర్శనమని విమర్శించారు. తన సొంత ప్రజలపైనే బాంబులు వేస్తూ.. జాతి నిర్మూలనకు పాల్పడే దేశం ఇలాంటి దురాక్రమణ చర్యలకు పాల్పడటంలో పెద్ద ఆశ్చర్యం కలిగించే విషయం కాదని అన్నారు.

# క్యూబాపై అమెరికా మరో కుట్ర

**-రావుల్ కాస్ట్రోపై హత్యాభియోగం**
**-ఖండించిన క్యూబా**
**-కరేబియన్ తీరంలో యుద్ధ నౌకల మోహరింపు**



వాషింగ్టన్, హవానా మే 21(నేటి దర్శిని)
30ఏళ్ళ నాటి ఒక విమాన ప్రమాదానికి సంబంధించి క్యూబా విప్లవ నేత రౌల్ కాస్ట్రోపై హత్యాభియోగాన్ని మోపుతూ అమెరికా బుధవారం నాడు ఒక పత్రాన్ని విడుదల చేసింది. ఈ ఘటన జరిగిన సమయంలో రౌల్ కాస్ట్రో రక్షణ మంత్రిగా వున్నారు. దాడికి ఆదేశాలిచ్చింది ఆయనేనని అమెరికా ఆరోపిస్తోంది. దీంతో అమెరికా, క్యూబాల మధ్య ఉద్రికత్తలు ఒక్కసారిగా పెచ్చరిల్లాయి.

**అసలేం జరిగింది?**

1996లో రెండు పౌర విమానాల కూలిపోయాయి. ఈ ఘటనల్లో నలుగురు చనిపోగా.. వారిలో ముగ్గురు అమెరికన్లు. అంతర్జాతీయ గగనతలంలో రెండు క్యూబా మిగ్ ఫైటర్లు ఈ దాడులు చేసినట్లు అమెరికా ఆరోపిస్తుంది. తన సోదరుడు ఫిడెల్ క్యాస్ట్రోతో కలిసి రౌల్ క్యాస్ట్రో గెరిల్లా యుద్ధం చేసి నియంత బాటిస్టా ప్రభుత్వాన్ని కూలదోసాడు. అనంతరం క్యూబాపై అమెరికా కుట్రలను తిప్పికొట్టడంలో రౌల్ కాస్ట్రో కీలక పాత్ర వహించారు. దీంతోపాటు 1961లో క్యూబాను ఆక్రమించేందుకు అమెరికా చేపట్టిన 'బేఆఫ్ పిగ్స్' ఆపరేషన్ విఫలం చేసింది కూడా రౌల్ క్యాస్ట్రోనే. క్యూబా రక్షణమంత్రిగా, ఫిడెల్ తరువాత అధ్యక్షుడిగా పనిచేశారు.

**క్యూబా ఎప్పటికీ లొంగదు : డియాజ్ కానెల్**

కాగా ఈ పరిణామాలపై క్యూబా అధ్యక్షుడు మిగ్వెల్ డియాజ్ కానెల్ తీవ్రంగా స్పందించారు. రౌల్ కాస్ట్రోపై అమెరికా అభిశంసనను తీవ్రంగా ఖండించారు. ఇదంతా రాజకీయ దురుద్దేశంతో చేస్తున్నదేనని, తద్వారా క్యూబాపై ఒత్తిడి పెంచాలని అమెరికా యోచిస్తోందని విమర్శించారు. ఇవన్నీ రాజకీయ కవ్వింపు చర్యలని అన్నారు. క్యూబాపై సైనిక చర్య చేపట్టడానికి ఒక సాకుగా దీన్ని తెరపైకి తీసుకువచ్చారని మిగ్వెల్ విమర్శించారు. ఈ ఘటనకు తమకెలాంటి సంబంధం లేదని, ఆ విమానాలు తమ గగనతలాన్ని ఉల్లంఘించాయని క్యూబా దీర్ఘకాలంగా చెబుతూ వస్తోంది. పైగా విమానాలను కూల్చివేయాలని తాను గానీ రౌల్ కాస్ట్రోగానీ ఆదేశాలివ్వలేదని అప్పటి అధ్యక్షుడు ఫిడెల్ కాస్ట్రో కూడా స్పష్టం చేశారు. అమెరికా, క్యూబాల మధ్య ఇప్పటికే నెలకొన్న శతృత్వాన్ని సమర్ధించుకునేందుకు ఎప్పుడో 30ఏళ్ళనాటి విమానం కూల్చివేత సంఘటనను తవ్వుతున్నారని క్యూబా నేతలు విమర్శించారు. ఆనాటి ఘటనలో నలుగురు అమెరికన్లు మరణించారు. ఇరాన్ తర్వాత ఇక క్యూబాదే వంతు అంటూ గత కొంతకాలంగా ట్రంప్ చెప్పుకుంటూ వస్తున్నారు. అయితే ప్రస్తుత తరుణంలో క్యూబాపై దాడి వల్ల ట్రంప్ మరింత ప్రజాదరణ కోల్పోవడం తప్ప జరిగేదేమీ లేదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి



**మిడ్జిల్ మే 21( నేటి దర్శిని ప్రతినిధి ):**
మిడ్జిల్ మండల కేంద్రంలో భారత మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి గురువారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. యువతకు ఆయన ఆదర్శప్రాయ నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మిడ్జిల్ సర్పంచ్ ఎడ్ల శంకర్, ఉప సర్పంచ్ మన్యం మమత, మండల నాయకులు మాజీ ఎంపిటిసి సంపత్ కుమార్,సాయిలు, మల్లికార్జున్ రెడ్డి, జహంగీర్, జహీర్, అదం, జంగయ్య, నరేష్, చంద్రమౌళి, గోదా కృష్ణ,వార్డు సభ్యులు కురుమయ్య, పర్వతాలు, పంజాం కృష్ణ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి......



**ఆమనగల్లు,మే 21(నేటి దర్శిని);**
ఆమనగల్ పట్టణం లో గురువారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాని కి పూలమాలలు వేసి కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్, ఆమనగల్ మాజీ సర్పంచ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు ముఖ్య అతిథులుగా హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు రాజీవ్ గాంధీ అడుగుజాడల్లో నేటి యువత ప్రయాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ ఎండి అబ్దుల్ ఖాదర్, సర్పంచ్ రాములు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జగన్,కాంగ్రెస్ నాయకులు కాలే మల్లయ్య,అవ్వారి శివలింగం,మానయ్య,కండే సాయి,ఖాదర్ ఖాద్రి,అబ్దుల్ హలీం,శ్రీకాంత్,ఎండి అబ్దుల్ రహీం, కరీం, ఫరీద్, ఐఎన్టియుసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్,మహేష్,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహారెడ్డి తనయుడి తొలి పుట్టినరోజు వేడుకలు..

- శుభాకాంక్షలు తెలిపిన రాజకీయ నాయకులు, స్నేహితులు



**మిడ్జిల్, మే 21 (నేటి దర్శిని ప్రతినిధి):**
మిడ్జిల్ మండల కేంద్రంలో మద్ది నర్సింహారెడ్డి తనయుడి తొలి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ఆనందోత్సాహాల నడుమ జరిగింది. ఈ వేడుకలకు వివిధ రాజకీయ పార్టీల మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, తోటి స్నేహితులు, అభిమానులు హాజరై చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు నిర్వాహకులు ఆత్మీయ స్వాగతం పలికి ప్రత్యేకంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోగా, కుటుంబ సభ్యులు మరియు స్నేహితులు ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మద్ది నర్సింహారెడ్డి మాట్లాడుతూ, తమ కుటుంబ వేడుకకు హాజరై ఆశీస్సులు అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ చేనేత ఐక్యవేదిక ఆధ్వర్యంలో చలో గద్వాల

**ఆమనగల్లు, మే21(నేటి దర్శిని)**
ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని చేనేత కార్మికుల కొరకు 25 మే2026 సోమవారం చేనేత హక్కుల సాధన సభను నిర్వహిస్తున్నారని తెలంగాణ ఐక్యవేదిక రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా గాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ చేనేత హక్కుల సాధన కొరకు ఈ సభను ఏర్పాటు చేస్తున్నారని, చేనేత సహకార సంఘాల నాయకులు,చేనేత కార్మికులు, అధిక సంఖ్యలో ఈ సభకు విచ్చేసి విజయవంతం చేయాలని చేనేత కార్మికులను శ్రీనివాస్ కోరారు.



# రైతు పండించిన పంటకు విలువ ఏది..?

- వరి, మొక్కజొన్న కొనుగోళ్లు, అధిక తూకాలు, గ్రేడింగ్ అక్రమాలు
- బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం

**మిడ్జిల్ , మే21 (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):**
జడ్చర్ల నియోజకవర్గం బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి నేటి దర్శిని ప్రతినిధితో మాట్లాడుతూ... వరి, మొక్కజొన్న రైతుల సమస్యలు, కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న అధిక తూకాలు, ధాన్యం గ్రేడింగ్‌లో జరుగుతున్న అక్రమాలు, బార్దాన్ కొరత,అనేక అంశాలపై తీవ్ర స్థాయిలో స్పందించారు. రైతులు "ఆరుగాలం కష్టపడి" పండించిన పంటను నెల రోజులుగా కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చి "రాత్రి పగలు అనకుండా అక్కడే తింటూ, అక్కడే పడుకుంటూ" కాపలా కాస్తున్న పరిస్థితిని ఆయన వివరించారు. రాబోయే రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున, అధికారులు మరియు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. "వర్షం వస్తే ఒక్కో రైతు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి" అంటూ రైతుల మానసిక పరిస్థితిని ఆయన భావోద్వేగంగా వివరించారు. అధిక తూకాల వ్యవహారంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు మరియు గతంలో కొనుగోలు కేంద్రాల వద్ద తిరుగుతూ "40 కిలోల 650 గ్రాముల కంటే ఒక్క గ్రాము కూడా ఎక్కువ తూకం వేయనివ్వం" అని చెప్పిన ప్రజాప్రతినిధులే ఇప్పుడు అదే కేంద్రాల్లో 41



కిలోల నుంచి 42 కిలోల వరకు తూకం వేయిస్తున్నారని ఆరోపించారు. "40.650 కంటే ఎక్కువ జోకితే దొంగతనమే" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. రైతుల నుంచి అదనంగా తీసుకుంటున్న ప్రతి కిలో వెనుక రైస్ మిల్లర్లు, కొందరు నాయకులు ఉన్నారని ఆరోపిస్తూ, "ఈ దొంగతనం వెనకాల మీరందరూ ఉన్నారు" అని నేరుగా విమర్శించారు. ప్రతి సంచిపై తరుగు పేరిట మరో అర కిలో నుంచి ఒక కిలో వరకు తగ్గిస్తున్నారని, మొత్తం మీద ప్రతి క్వింటాల్‌కు రైతు 4 నుంచి 5 కిలోల వరకు నష్టపోతున్నాడని అన్నారు. ధాన్యం గ్రేడింగ్ అంశాన్ని ప్రస్తావిస్తూ, తాను రకాల ధాన్యాన్ని గ్రేడ్-1గా గుర్తించి ప్రతి క్వింటాల్‌కు అదనంగా ?20 రైతులకు అందేలా చేశామని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు అన్ని రకాల ధాన్యాన్ని "కామన్ రకం" కింద చూపిస్తూ రైతులకు రావాల్సిన అదనపు డబ్బును కట్ చేస్తున్నారని ఆరోపించారు. "దాదాపు లక్షల క్వింటాళ్లకు రావాల్సిన ఆ ఇరవై రూపాయలు ఎక్కడికి పోతున్నాయి?" అని ప్రశ్నించారు. "రైస్ మిల్లర్లతో కుమ్మక్కై రైతులకు నష్టం చేస్తున్నారు" అంటూ ప్రభుత్వ వైఖరిపై తీవ్ర విమర్శలు చేశారు. మొక్కజొన్న రైతుల పరిస్థితిని ప్రస్తావిస్తూ "నెల పదిహేను రోజులుగా రైతులు కల్లాల్లో మొక్కజొన్న కుప్పలు పోసి ఎప్పుడెప్పుడు తూకం వేస్తారా అని ఎదురుచూస్తున్నారు" అని అన్నారు. మొక్కజొన్న తడిస్తే "బూజు ఎక్కుతుంది, ఫంగస్ వస్తుంది, దేనికీ పనికిరాదు" అని తెలిసినా ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని ప్రశ్నించారు. రైతులకు అవసరమైన బార్దాన్ సంచులు కూడా ప్రభుత్వం అందించలేకపోతూ, "సంచులు కొనుక్కోండి రైతులారా" అని చెప్పడం అన్యాయమని అన్నారు. రైతు ఒక సంచి ?30 నుండి 35వరకు కొనుగోలు చేస్తే ప్రభుత్వం మాత్రం ?21 మాత్రమే చెల్లిస్తోందని, దీంతో రైతు నేరుగా నష్టపోతున్నాడని పేర్కొన్నారు. "ప్రభుత్వానికే దొరకని సంచి రైతుకు ఎక్కడ దొరుకుతుంది?" నీవు ఒక స్థానిక ప్రజా ప్రతినిధివి ప్రభుత్వ విపువ్వ నీవే సంచులు తెప్పించ లేకపోతే రైతులు ఎక్కడనుండి తెచ్చుకుంటారని ప్రశ్నించారు. పైగా నీవే సంచులు తెచ్చుకోమనడం సిగ్గుచేటు అన్నారు. హమాలీలు లేరనే పేరుతో రైతులనే "మీరు పది మందిని తెచ్చుకుని, మీరే నిప్పుకోండి" అని చెప్పడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. మిడ్జిల్ కొనుగోలు కేంద్రంలో లారీలు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తే హమాలీలు ఎక్కువ మొత్తంలో డబ్బులు అడుగుతున్నారని అన్న రైతుల తోటి కాళ్లు మొక్కు దండం పెట్టు, పనులు చేయించుకోవాలని ఇది కూడా నాకు చెప్తారా అని అనడం జరిగింది.

# బక్రీద్ పండుగ సందర్భంగా గోవుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా





- చెక్‌పోస్టుల తనిఖీ చేసిన మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్

**మిడ్జిల్, మే 21(నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):**
బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్టులను జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ గురువారం మిడ్జిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి వాహనాల తనిఖీలను కట్టుదిట్టంగా నిర్వహించాలని, అనుమానాస్పద వాహనాలను పూర్తిస్థాయిలో పరిశీలించాలని సూచించారు. గోవుల అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, రాత్రి వేళల్లో ప్రత్యేక అప్రమత్తతతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లాలో గోవుల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు



అన్ని చెక్‌పోస్టుల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతర్‌జిల్లా మార్గాల్లో వాహనాల తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం జిల్లా ఎస్పీ మిడ్జిల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరును పరిశీలించారు. స్టేషన్‌లో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని, ప్రజల ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ రైతులకు ప్రత్యేక విజ్ఞప్తి చేస్తూ, రహదారులపై ధాన్యాన్ని ఆరబెట్టరాదని సూచించారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం వలన వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉండటంతో పాటు రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా రైతులు రహదారులను వినియోగించే ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యాన్ని రోడ్లకు దూరంగా ఉన్న సురక్షిత ప్రదేశాల్లోనే ఆరబెట్టుకోవాలని కోరారు. ఈ సందర్శనలో జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేష్, మిడ్జిల్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ం

# కొత్తపేట చౌరస్తాలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

**కొత్తపేట, మే 22 (నేటి దర్శిని):**
దివంగత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలోని కొత్తపేట చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. కొత్తపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగాల కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



# ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్‌తో ప్రజల వద్దకే పోలీసు సేవలు

● జిల్లా ఎస్పీ డి..జానకి ఐపిఎస్



**మిడ్జిల్,మే 21 (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో) :**
ప్రజలకు మరింత చేరువయ్యే లక్ష్యంతో మహబూబ్ నగర్ జిల్లా పోలీసులు ఆన్‌సైట్ -ఎఫ్ఐఆర్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ డి.జానకి ప్రకటనలో తెలిపారు. ఫిర్యాదు దారులు పోలీస్ స్టేషన్‌కు రావాల్సినఅవసరం లేకుండా, సంఘటన జరిగిన ప్రదేశానికే వెళ్లి ఫిర్యాదులను స్వీకరించి ఎఫ్ఐ నమోదు చేసే ఈ విధానం ద్వారా బాధితులకు తక్షణ న్యాయం అందేలా చర్యలు తీసు కుంటు న్నామని ఎస్పీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు త్వరితగతిన, పారదర్శ కంగా, నమ్మకమైన పోలీసు సేవలు అందించాలనే ఉద్దేశంతో మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ శాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ 'ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్' విధానాన్ని అమలు చేస్తోంది. బాధితులు పోలీస్ స్టేషన్‌కు రావడానికి ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితుల్లో, సంఘటన స్థలానికే వెళ్లి ఫిర్యాదు స్వీకరించి వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ద్వారా బాధితులకు తక్షణ న్యాయం అందించేందుకు ఈ విధానం ఎంతో ఉపయోగపడుతోంది. ప్రత్యేకించి మహిళపై అత్యాచారాలు, చిన్న పిల్లలపై జరిగే నేరాలు, రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, చోరీలు, గొడవలు, మిస్సింగ్ కేసులు, లైంగిక వేధింపులు, బాల్యవివాహాలు, ర్యాగింగులు, వృద్ధులు, దివ్యాంగులు, గ్రామీణ ప్రాంత ప్రజలు, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న బాధితులకు ఈ సేవ ఎంతో మేలు అనేక సందర్భాల్లో ప్రజలుఅత్యవసర సమయంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్లలేని పరిస్థితుల్లో 100 డయల్ కు గాని లేదా సంబంధిత పోలీస్ అధికారికి నేరుగా ఫోన్ చేసి సమాచారం అందజేస్తే పోలీసు అధికారులు, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి తక్షణ చర్యలు ప్రారంభిస్తారు. సమస్య ఎక్కడ జరిగినా... ప్రజలకు పోలీసు సహాయం త్వరగా అందాలన్నదే మా లక్ష్యం. ఫిర్యాదు వచ్చిన వెంటనే పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని అవసరమైన చర్యలు తీసుకుంటారు. దీనివల్ల సమయం ఆదా కావడంతో పాటు కేసుల దర్యాప్తు మరింత వేగంగా, సమర్థవంతంగా జరుగుతుందని, వనపర్తి జిల్లా పోలీసులు ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తూ, ప్రజల్లో భద్రతా భావన పెంపొందించే దిశగా కృషి చేస్తున్నారు. ప్రజలు ఎలాంటి భయం లేకుండా తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావాలి. ప్రతి ఫిర్యాదుపై బాధ్యతాయుతంగా స్పందించి బాధితులకు న్యాయం అందించేందుకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఎస్పీ తెలిపారు.
ఈ విధానం ద్వారా ఇప్పటికే పలు కేసుల్లో బాధితులకు వేగవంతమైన న్యాయం అందుతున్నట్లు తెలిపారు. భయపడకుండా ముందుకు వచ్చి సమాచారం అందిస్తే పోలీసు శాఖ ప్రతి బాధితుడికి అండగా ఉంటుందని ఎస్పీ భరోసా ఇచ్చారు.

# అర్బన్ చాలెంజ్ ఫండ్‌తో వరంగల్‌కు రూ.4,674 కోట్లు : ఎంపీ డాక్టర్ కడియం కావ్య

● కేంద్రం ఆమోదంతో నగరాభివృద్ధికి ఉపయోగం



**ఉమ్మడి వరంగల్, మే 21 (నేటి దర్శిని బ్యూరో):**
కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అర్బన్ చాలెంజ్ ఫండ్ కింద వరంగల్ నగరానికి రూ.4,674 కోట్ల భారీ నిధులు మంజూరైనట్లు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియంకావ్యతెలిపారు.తెలంగాణకు ఆమోదమైన మూడు ప్రాజెక్టులకు మొత్తం రూ.5,681 కోట్లు కేటాయించగా, అందులో అత్యధిక భాగం వరంగల్‌కే దక్కడం రాష్ట్ర ప్రభుత్వ కృషికి నిదర్శనమని ఎంపీ పేర్కొన్నారు. ఈ నిధులతో నగరంలో డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ, వరద నివారణ పనులు, పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టులు అమల్లోకి వస్తే వరంగల్ నగర రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని, ప్రజలకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎంపీ ఆశాభావం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం వద్ద సమర్థవంతంగా ప్రతిపాదనలు ఉంచి ఈ నిధులు సాధించిందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు. పట్టణాభివృద్ధిపై సీఎం ప్రత్యేక దృష్టి ఫలితంగానే వరంగల్‌కు ఈ స్థాయి నిధులు లభించడం జరిగిందన్నారు.
ప్రాజెక్టుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి 50 శాతం నిధులుసమకూర్చనున్నాయని, మిగతా భాగం హడ్కో రుణాల ద్వారా సమీకరించనున్నట్లు అధికారులు తెలిపారు. పనులు పూర్తయిన తర్వాత వరంగల్ ఆధునిక నగరంగా రూపుదిద్దుకోనుందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు.

# మాజీ మున్సిపల్ చైర్మన్ దేవేందర్ నాయక్ జన్మదిన వేడుకలు

● రైతులకు మజ్జిగ పంపిణీ.. వృద్ధాశ్రమంలో బియ్యం, పండ్ల అందజేత





**చింతపల్లి, మే 21 (నేటి దర్శిని):**
దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వద్త్య దేవేందర్ నాయక్ జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సీసీఐ కుర్మేడు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం చింతపల్లి వృద్ధాశ్రమాన్ని సందర్శించి వృద్ధులకు 25 కిలోల బియ్యం బ్యాగులు, పండ్లను అందజేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు దేవేందర్ నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పానుగంటి శ్రీకాంత్, చింతకుంట్ల రాకేష్, చిక్కొండ సాయిరాం, జమ్ముల శివ, ఎర్ర రాకేష్, తంగెళ్ళ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

● అధికారులకు అదనపు కలెక్టర్ కిరణ్మయి ఆదేశాలు



**రంగారెడ్డి, మే 21(నేటి దర్శిని):**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 22న శుక్రవారం నిర్వహించనున్న జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కిరణ్మయి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గురువారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలలో ఇప్పటికే ప్రజా పాలన కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించబడినట్లు పేర్కొంటూ, అదే స్ఫూర్తితో జిల్లా స్థాయి కార్యక్రమాన్ని మరింత ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ఫోటోలు, వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలు, ప్రభుత్వం కేటాయించిన నిధుల సమాచారం వంటి అంశాలతో సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఆయా వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల పురోగతి, సాధించిన విజయాలను సమగ్రంగా ప్రతిబింబించే విధంగా నివేదికలు ఉండాలని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా, వివిధ శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేలా ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి, శాఖల వారీగా అధికారులు సమన్వయంతో పనిచేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ కిరణ్మయి పిలుపునిచ్చారు.

# హయత్‌నగర్ అభివృద్ధి అంశాలపై టౌన్‌హాల్ సమావేశంలో నవజీవన్ రెడ్డి వినతి



**నాగోల్, మే 20 (నేటి దర్శిని):**
మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నాగోల్ అల్కాపురి ఎక్స్‌రోడ్‌లోని స్వాగత్ గ్రాండ్ హోటల్‌లో నిర్వహించిన టౌన్‌హాల్ సమావేశంలో హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. కార్పొరేషన్ కమిషనర్ టి. వినయ్ కృష్ణ రెడ్డి (ఐఏఎస్) అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో కార్పొరేషన్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పన, ప్రజా అవసరాలు మరియు భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హయత్‌నగర్ డివిజన్‌కు సంబంధించిన పలు అభివృద్ధి అంశాలను ఎంపీ మరియు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణం, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సౌకర్యాల మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటు, పార్కుల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టేందుకు ఇలాంటి టౌన్‌హాల్ సమావేశాలు ఎంతో ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు స్థానిక సంస్థల సమన్వయంతో ఎంపీ ఈటల రాజేందర్ కృషి చేస్తున్నారని నవజీవన్ రెడ్డి అభినందించారు. సమావేశంలో కార్పొరేషన్ అధికారులు, ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన మాజీ కార్పొరేటర్లు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, వివిధ సామాజిక సంస్థల సభ్యులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొని తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేశారు.


# ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు ఇవ్వాలి

● నారి ఐలయ్య



**నిడమనూరు,మే 21 (నేటి దర్శిని)**
ఉపాధి హామీ లో పనిచేస్తున్న కూలీలకు ప్రభుత్వమే పనిముట్లు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం నిడమానూరు మండలంలోని నార్మమ్మగూడెం గ్రామంలో ఉపాధి హామీ పనిచేస్తున్న ప్రదేశాన్ని సందర్శించి కూలీలతో ఆయన మాట్లాడారు గతంలో ప్రభుత్వమే వంద శాతం నిధులు కేటాయించి కూలీలకు తట్టా పారా గడ్డపార పనిముట్లను అందించిందని నేడు అవేవీ లేకుండా పని చేయించడం సరైనది కాదని ఆయన అన్నారు. రాష్ట్రాలపై భారాలు మోపుతూ కూలీలను ఈ పథకానికి దూరం చేసి ఉపాధమిని నిర్వీర్యం చేసి ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఆయన అన్నారు రెండు పూటలా ఫోటో విధానంతో కూలీలు నష్టపోతున్నారని వెంటనే ఎత్తివేయాలని వీబీజీ రామ్ జి స్కీమును ఉపసంహరించుకొని పాత పద్ధతిలో ఉపాది హామీ ని కొనసాగించాలని,కనీస వేతనం అమలు చేయాలని, సంవత్సరానికి ?200 రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు ఉపాధి హామీ కార్మికుల సమస్యలు పరిష్కారానికి సంఘం పోరాడుతుందని అన్నారు అనంతరం గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్ష కార్యదర్శులుగా, మంచికంటి రుక్మిణమ్మ, మాతంగి రామకృష్ణ, సహాయ కార్యదర్శి గా,పాకాల అన్నపూర్ణ, ఉపాధ్యక్షుడిగా రావుల శ్రీను, కోశాధికారిగా, చేయవండి మల్లేష్,ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో కేవీపీస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేష్, నల్లబోతు సోమయ్య, ఎక్కలూరి గోవర్ధన్ రెడ్డి, మన్నె ముత్తమ్మ, కోట రాజు, వడ్డే కొండలు, పోలే చిరంజీవి, గడ్డం రామకృష్ణారెడ్డి, మందటి శ్రీనివాస్ రెడ్డి, కాసిరెడ్డి కోటమ్మ, పాకాల సైదులు, నీరుడు కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగను కలిసిన పశ్చిమగోదావరి జిల్లా నేతలు



**హైదరాబాద్,మే21 (నేటి దర్శిని):**
పశ్చిమగోదావరి జిల్లా నిడదవోలు మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన ఉంగ్రాజవరపు వేదులరాజు మాదిగ ప్రముఖ దళిత ఉద్యమ నాయకుడు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీ కార్యక్రమం కొరపాక అంజి మాదిగ, బొడ్డు అద్వైత్ మాదిగ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సామాజిక అంశాలు, మాదిగ సమాజ అభ్యున్నతి, ఎమ్మార్పీఎస్ ఉద్యమ కార్యక్రమాలపై చర్చించినట్లు నాయకులు తెలిపారు. దళిత హక్కుల సాధనలో మందకృష్ణ మాదిగ చేస్తున్న కృషిని వారు అభినందించారు. అలాగే ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు. నాయకుల మధ్య జరిగిన ఈ సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగింది.

## ట్యాంక్ శుద్ధి చేసిన సర్పంచ్ కాలే గణేష్

- నిత్యం ప్రజల మధ్యలోనే సర్పంచ్
- చర్ల పటేల్ గూడా ప్రజల మన్ననలు పొందుతున్న సర్పంచ్





**ఇబ్రహీంపట్నం, మే 22 (నేటి దర్శిని):**
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని చర్ల పటేల్ గూడా గ్రామ సర్పంచ్ కాలే గణేష్ గురువారం గ్రామానికి మంచినీటిని సరఫరా చేసే ట్యాంక్ ను కార్మికులతో కలిసి తాను ఒక కార్మికరుడిగా మంచి నీటి ట్యాంకు శుద్ధి చేశారు.ఎప్పుడు ప్రజల్లోనే ఉండటం, ప్రతి ఒక్కరి సమస్యలను అడిగి ఎప్పటికప్పుడు తీర్చడం ఆయన సొంతమని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ కాలే గణేష్ గతంలో ట్రాక్టర్ డ్రైవర్ గా తన ప్రస్థానం మొదలైందని అంచెలంచెలుగా ప్రజల ఆశీస్సులతో సర్పంచ్ అయ్యానని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలనేదే తన కోరిక అని అన్నారు. తన చివరి శ్వాస వరకు ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానని తెలిపారు. ప్రస్తుత సమాజంలో ఇలాంటి సర్పంచిని చూసి చాలామంది నేర్చుకోవాలని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఇలాంటి గొప్ప మనసున్న వ్యక్తి చెర్ల పటేల్ గూడ గ్రామానికి సర్పంచ్ గా ఎన్నిక కావడం గ్రామస్తులకు ఎంతో గర్వకారణం అని గ్రామ పెద్దలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులను త్వరితగతిన విడుదల చేస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని సర్పంచ్ కాలే గణేష్ అన్నారు.

## యాదాద్రి జిల్లాలో రైతుల ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన తెలంగాణ రక్షణ సేన ఆలేరు ఇంచార్జ్ కందాడి మణిపాల్ రెడ్డి వినతి..




**యాదాద్రి భువనగిరి, మే 21(నేటి దర్శిని):**
యాదాద్రి భువనగిరి జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి రైతులను ఇబ్బందుల నుంచి ఆదుకోవాలని కోరుతూ టీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కందాడి మణిపాల్ రెడ్డి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. జిల్లాలోని పలు మండలాల పరిధిలో రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యాన్ని కల్లాల్లో నిల్వ ఉంచి రైతులు రేయింబవళ్లు కాపలా కాస్తూ తీవ్ర ఎండలను తట్టుకోలేక అనారోగ్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో ఆస్పత్రుల పాలవుతున్న పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. ఈ సమయంలో భారీ వర్షాలు కురిస్తే ఆరుగాలం శ్రమించి పండించిన పంట పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల కష్టం వృథా కాకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. అలాగే రైతులు పండించిన పంట దళారుల చేతుల్లోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, సరైన మద్దతు ధర రైతులకు అందేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు. రైతుల సమస్యలను గుర్తించి వెంటనే స్పందిస్తే ప్రభుత్వం పట్ల రైతుల్లో మరింత నమ్మకం పెరుగుతుందని కందాడి మణిపాల్ రెడ్డి అభిప్రాయపడ్డారు.



# ఈతకు వెళ్లి యువకుడు గల్లంతు

- కిష్టరాయినిపల్లి శివారులో ఘటన.. మృతదేహం కోసం గాలింపు

**చింతపల్లి, మే 21 నేటి దర్శిని ప్రతినిధి:**
చింతపల్లి మండలంలోని కిష్టరాయినిపల్లి గ్రామ శివారులో ఉన్న నీటి కుంటలో ఈతకు వెళ్లిన ఓ యువకుడు ప్రమాదవశాత్తు మునిగిపోయిన ఘటన గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. హైదరాబాద్ ముసారాంబాగ్‌కు చెందిన సయ్యద్ బుఖారి సఫాన్ (17) మరో ఇద్దరితో కలిసి కుంటలో ఈతకు వెళ్లాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు లోతైన నీటిలో మునిగిపోయినట్లు సమాచారం.
ఘటనపై సమాచారం అందుకున్న చింతపల్లి పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు ప్రారంభించారు.
రాత్రి వరకు యువకుడి మృతదేహం లభ్యం కాలేదని, గాలింపు కొనసాగుతున్నట్లు ఎస్సై ముత్యాల రామ్మూర్తి తెలిపారు.





# ప్రజలను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు

- ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి జవహర్‌నగర్ సమస్యలపై అఖిలపక్ష క్షేత్రస్థాయి పర్యటన ఎంపీ ఈటెల రాజేందర్

**ఎల్బీనగర్..మే 21 నేటి దర్శిని**
జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ నిర్వహణలో రాంకీ సంస్థ వ్యవహరిస్తున్న తీరుపై ప్రజాప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు హామీ ఇచ్చిన సౌకర్యాలు కల్పించకుండా సంస్థ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి హెచ్చరించారు.గురువారం నాగోల్‌లోని స్వాగత్ గ్రాండ్ హోటల్‌లో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి, జవహర్‌నగర్ సమస్యలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో ఎంపీ ఈటెల రాజేందర్, కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సుధీర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మల్లారెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.
సమీక్ష సందర్భంగా జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ సమస్య ప్రధాన చర్చగా మారింది. డంపింగ్ యార్డ్ కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యేలు, మున్సిపల్ చైర్మన్లు, సామాజిక కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. రాంకీ సంస్థకు ప్రతి ఏడాది కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నప్పటికీ ఒప్పందం ప్రకారం ప్రజలకు అందించాల్సిన మౌలిక వసతులు కల్పించడం లేదని విమర్శించారు.ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ జవహర్‌నగర్ పరిసర ప్రాంతాల్లో దుర్గంధం తీవ్రంగా వ్యాపించి ప్రజలు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. భూగర్భ జలాలు కలుషితమై తాగునీటి సమస్య మరింత తీవ్రమైందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు త్వరలో అఖిలపక్ష బృందంతో కలిసి క్షేత్రస్థాయి పర్యటన నిర్వహిస్తామని తెలిపారు. అధికార యంత్రాంగం ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలని సూచించారు.ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జవహర్‌నగర్ సమస్యను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతో మల్కాజిగిరి కార్పొరేషన్ అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నారని చెప్పారు. ప్రజలు రాంకీ సంస్థపై నమ్మకం కోల్పోయారని, అన్ని అంశాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు.ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రాబోయే వర్షాకాలంలో వరదలు, మురుగు సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ జవహర్‌నగర్ సమస్యతో స్థానిక ప్రజలు విసిగిపోయారని, శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందన్నారు.కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల సూచనల మేరకు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అందరి సహకారంతో మల్కాజిగిరి కార్పొరేషన్ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామని చెప్పారు.ఈ సమావేశంలో పలు కార్పొరేషన్ల చైర్మన్లు , మాజీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు,, ప్రజా రాజకీయ నేతలు పాల్గొన్నారు.





# ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

- లబ్ధిదారులకు అందజేసిన ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు

**రంగారెడ్డి జిల్లా మే 22 మే 21 నేటి దర్శిని**
ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి సిఫారసుతో షాద్ నగర్ నియోజకవర్గంలో పలువురికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసుతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్సీ కార్యాలయం షాద్ నగర్ లో లబ్ధిదారులకు ప్రజా ప్రతినిధులు మరియు బీఆర్ఎస్ నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు నడికూడ అనిత రఘునాథ్ యాదవ్,బిఎస్ సుధీర్ మాజీ కౌన్సిలర్ ఈశ్వర్ రాజు, మామిడి పల్లి మాజీ ఎంపీటీసీ కాట్నా రవీందర్,మాజీ సర్పంచులు శేరిగూడ ప్రశాంత్ రెడ్డి,పాపిరెడ్డి గూడ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,కొండన్నగూడ ఎలగనమోని శ్రీనివాస్ యాదవ్,కిషన్ నగర్ శ్రీశైలం యాదవ్,చౌలపల్లి డిప్యూటీ సర్పంచ్ సత్తయ్య, నర్సప్పగూడ ఉపసర్పంచ్ సిద్దయ్య, బిఆర్ఎస్ నాయకులు యాదయ్య,శేరి శ్రీనివాస్ రెడ్డి నర్సప్ప గూడ జంగిల్ కుమార్,రంగాపూర్ ఆంజనేయులు, గణేష్ అవినాష్ నవీన్,నందిగామ తుప్పుడు క్రిష్ణ బిఆర్ఎస్ నాయకులు దినేష్ సాగర్, కుమ్మరి విష్ణు, నారాయణ, అంజయ్య గౌడ్,మహిపాల్ గౌడ్, మేకల రాజు,జంగయ్య, డాక్టర్ నాగేష్, ప్రశాంత్, సల్లావుద్దీన్, కావలి నరసింహ, కర్రోల శివకుమార్,ప్రకాష్, వీరేందర్, శివ,శేఖర్, బాలకృష్ణ, నడి కూడా సంతోష్ యాదవ్, మల్లేష్, హన్మారి రాజు,కుమ్మరి అభి తదితరులు పాల్గొన్నారు..





## అందాలు ఆరబోసిన మిల్కీ బ్యూటీ

# మెగాస్టార్ చిరంజీవి హీరోగా 158వ చిత్రం

## క్లాప్ కొట్టిన తమ్ముడు పవన్ కళ్యాణ్



మెగాస్టార్ చిరంజీవి హీరోగా 158వ చిత్రం గురువారం మొదలైంది. కె.ఎస్.రవీంద్ర (బాబీ కొల్లి) దర్శకత్వంలో కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై కె. నారాయణ నిర్మిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోలో పూజా కార్యక్రమాలతో ఈ చిత్రం ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ క్లాప్ కొట్టారు. చిరంజీవి కుమార్తె సుస్మిత కెమెరా స్విచ్చాన్ చేశారు. దర్శకుడు వి.వి.వినాయక్ గౌరవ దర్శకత్వం వహించారు. అయితే ఈ సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆసక్తికర విషయాలు చోటు చేసుకున్నాయి. అన్నపూర్ణ స్టూడియోకు చిరంజీవి, తన సోదరుడు పవన్‌కల్యాణ్ ఒకే కారులో వచ్చారు. తదుపరి నాగబాబు జాయిన్ అయ్యారు. ముగ్గురు కలిసి ఒకే సోఫాలో కూర్చుని చక్కగా ముచ్చటించుకున్నారు. చిరంజీవి పక్కన ఉన్నంత సేపు పవన్ ఎంతో వినయంగా ఉన్నారు. ఈ దృశ్యాన్ని చూసి అభిమానులు సంబరపడిపోయారు. చాలాకాలం తర్వాత ముగ్గురు సోదరులను ఒకే వేదికపై చూడటం కనుల విందుగా ఉందంటూ కామెంట్స్ చేస్తున్నారు. అలాగే చిరంజీవి, పవన్ కల్యాణ్, రామ్‌చరణ్ ఫొటోలను చిత్రించిన పట్టు శాలువాతో చిరంజీవిని సన్మానించింది చిత్ర బృందం. మరో ఆసక్తికర విషయం ఏంటంటే.. పవన్‌కల్యాణ్‌కి భక్తుడైన బండ్ల గణేశ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బండ్లను చూడగానే పవన్ దగ్గరకు తీసుకుని భుజంపై చేయి వేసి మాట్లాడుతూ లోపలికి తీసుకెళ్లారు. ఆ కాసేపు బండ్ల మొహం హై వోల్టేజ్ బల్బ్‌లా వెలిగిపోయింది. ఎప్పటిలాగే వినయంగా చేతులు కట్టుకుని మాట్లాడారు బండ్ల గణేశ్. చిరంజీవి సైతం బండ్లను హత్తుకున్నారు. అభిమానులు మాత్రం 'బండ్లన్నకు ఇవాళ పండగే.. ఆయన అభిమానించే హీరోలతో సరదాగా కాసేపు ముచ్చటించారు. ఈ రోజు ఆయనకు నిద్ర పట్టదేమో' అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి అనశ్వర రాజన్ కూడా హాజరయ్యారు. ఈ చిత్రంలో ఆమె చిరుకు కుమార్తెగా కనిపించనున్నట్లు టాక్ నడుస్తోంది.

# చిరుకు కూతురుగా అనస్వర

చిత్రపరిశ్రమలో ఎప్పుడు ఎవరిని అదృష్టం వరిస్తుందో చెప్పడం చాలా కష్టం. కొంతమందికివరుస విజయాలు అందుకున్నా కొన్నిసార్లు ఛాన్స్ లు రావు. మరికొంతమందికి ఒక్క సినిమా చేసినా మెగా ఛాన్స్ వచ్చేస్తోంది. తాజాగా మలయాళ బ్యూటీ అనస్వర రాజన్ రెండో కేటగిరిలో ఉందని చెప్పొచ్చు. చిన్న చిన్న పాత్రలు చేస్తూ కెరీర్ ను ప్రారంభించిన ఈ బ్యూటీ ప్రస్తుతం స్టార్ హీరోయిన్ గా కొనసాగుతోంది. ఛాంపియన్ సినిమాతో అనస్వర తెలుగు ఇండస్ట్రీకి పరిచయమైంది. రోషన్ హీరోగా ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించిన ఈ సినిమా గతేడాది రిలీజ్ అయ్యి మిక్స్డ్ టాక్ ను అందుకుంది. సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయినా అనస్వర న్యాచురల్ యాక్టింగ్ కి తెలుగు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. అమ్మడికి టాలీవుడ్ లో మంచి భవిష్యత్ ఉంటుందని జోస్యం కూడా చెప్పారు. ఇప్పుడు ఆ జోస్యం నిజమైంది. ఈ చిన్నది తన రెండో సినిమానే మెగాస్టార్ చిరంజీవితో చేస్తోంది. మెగాస్టార్ చిరంజీవి- బాబీ కొల్లి కాంబోలో వస్తోన్న చిత్రం మెగా 158. కెవిఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తోన్న ఈ చిత్రం తాజాగా పూజా కార్యక్రమాలను పూర్తిచేసుకుంది. ఈ ప్రారంభోత్సవంలో పవన్ కళ్యాణ్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం విశేషం. చిరంజీవిపై చిత్రీకరించిన ప్రారంభ సన్నివేశానికి పవన్ కళ్యాణ్ క్లాప్ కొట్టారు. ఇక ఈ చిత్రంలో అనస్వర ఒక కీలక పాత్రలో నటించబోతోంది. చిరుకు కూతురిగా ఆమె నటిస్తోందని తెలుస్తోంది. మెగాస్టార్ సినిమాలో ఒక చిన్న పాత్ర చేసినా అది ఈ తరం నటీనటులకు అచీవ్ మెంట్ అని చెప్పొచ్చు. ఎన్నోఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్న హీరోయిన్లకు రాని మెగా ఛాన్స్ రెండో సినిమాకే ఈ మలయాళ బ్యూటీకి దక్కడం నిజంగా ఆమె అదృష్టమని నెటిజన్స్ అంటున్నారు. ఏది ఏమైనా అనస్వర నక్కతోక తొక్కింది అని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.



# ఉప్పెనను మించిన ట్విస్ట్ ఉంటుంది



రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న చిత్రం 'పెద్ది'. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రచారంలో భాగంగా బుచ్చిబాబు, రామ్ చరణ్ కార్ డ్రైవ్ చేస్తూ ఇంటర్వ్యూ నిర్వహించారు. 'మీకు ఇష్టమైన ఎపిసోడ్ ఏది?' అని దర్శకుడు అడగ్గా.. 'దిల్లీ ఎపిసోడ్ చాలా బాగుంటుంది. సినిమాలో నాకు ఇష్టమైన పార్ట్ అది. 'పెద్ది' మొత్తంలో ఎక్కువ మలుపులు ఉండేది ఆ ఎపిసోడ్‌లోనే కదా.. ఉప్పెనలో ట్విస్ట్ కంటే 100రెట్లు ఎక్కువ ఉంటుంది ఆ ఎపిసోడ్ అని చెప్పారు

# డ్రాగన్‌కు 64 మిలియన్ల వ్యూస్




పొరపాటున కూడా నా కలలోకి రావొద్దు' అంటూ రికార్డును తన ఖాతాలో వేసుకున్నారు అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్. ఆయన ప్రధాన పాత్రలో ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న చిత్రం 'డ్రాగన్' తారక్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా నుంచి మొదటి అప్‌డేట్‌గా గ్లింప్స్‌ను విడుదల చేశారు. 4 నిమిషాలు ఉన్న ఈ వీడియో సోషల్ మీడియాను షేక్ చేసింది. ఇప్పుడు రికార్డును కూడా నమోదు చేసింది. 24 గంటల్లో 'డ్రాగన్' గ్లింప్స్ 64 మిలియన్లకు పైగా వ్యూస్‌ను సొంతం చేసుకున్నట్లు టీమ్ తెలిపింది. ఇప్పటివరకూ ఇండియాలో ఏ సినిమా గ్లింప్స్‌నకు ఇన్ని వ్యూస్ రాలేదని వెల్లడించింది. ఇది ఆల్‌టైం రికార్డు అంటూ పోస్టర్ విడుదల చేసింది. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని భవిష్యత్తులో మరిన్ని రికార్డులు రావడం ఖాయమంటూ ఫ్యాన్స్ భావిస్తున్నారు. తాజాగా విడుదల చేసిన గ్లింప్స్‌లో ఎన్టీఆర్ 'డ్రాగన్'గా రక్తపాతం సృష్టించే శక్తిమంతమైన పాత్రలో కనిపించారు. విజువల్స్ ప్రత్యేకమైన కథా ప్రపంచాన్ని ఆవిష్కరించాయి. 'కె.జి.ఎఫ్' చిత్రాలతో పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల్ని అలరించిన దర్శకుడు ప్రశాంత్‌నీల్ 'సలార్' తర్వాత తెరకెక్కిస్తున్న సినిమా ఇది. ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జూన్ 11న ప్రేక్షకుల ముందుకురానుంది.

# కలకాలం గుర్తుండిపోవాలి



'ప్రేమలు' చిత్రంతో దక్షిణాది పరిశ్రమను ఒక్కసారిగా ఆకర్షించింది మలయాళీ సోయగం మమితా బైజు. ప్రస్తుతం ఈ భామ వరుస సినిమాలతో బిజీగా ఉంది. తమిళంలో సీఎం విజయ్‌తో కలిసి నటించిన 'జన నాయగన్' త్వరలో విడుదలకు సిద్ధమవుతున్నది. తెలుగులో సూర్య సరసన 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రంలో నటిస్తున్నది. ఇలా ఈ ముద్దుగుమ్మ సినిమాల లైనప్ భారీగానే ఉంది. అనతికాలంలో అగ్ర కథానాయికగా పేరు తెచ్చుకోవడం ఆనందంగా ఉందని, నటిగా తాను నిర్ధిష్టమైన లక్ష్యాన్ని పెట్టుకున్నానని చెబుతున్నది మమితా బైజు. 'ఉత్తమ కథా చిత్రాల్ని ఎంచుకొని సవాళ్లతో కూడిన పాత్రలు చేయాలనుంది. నన్ను ఎప్పటికీ ఇష్టపడేలా అభిమానుల ప్రేమను పొందాలి. ఇండస్ట్రీ నుంచి రిటైర్ అయ్యాక గడచిపోయిన రోజులు గుర్తుకువస్తే హృదయం ఆనందంతో నిండిపోవాలి. నటిగా కలకాలం గుర్తుండిపోవాలి. అదే నా లక్ష్యం' అని చెప్పుకొచ్చింది మమితాబైజు.

Published and Owned By Katta Hima Pavani Published at H.No:4-8-301/34SP, Sathya Nagar Colony, Hayath Nagar, Ranga Reddy, Telangana-501505. Printed at Smilys Online 6-7-48, Vanasthalipuram Shopping Complex, Ranga Reddy District, Telangana-500070, Editor: Katta Hima Pavani, PRGI NO: TGTEL/25/A0471, Phone: 94920 33365